# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ సోమవారం, 17 - మార్చి - 2025 సంపుటి : 16 సంచిక : 222 పేజీలు 08 వెల : 6/-


## ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది



● అన్నిరంగాల్లో అభివృద్ధే ధ్యేయం : మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

జిల్లాను అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నానని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ చేసినందుకు ముఖ్యమంత్రికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతగా ఆదివారం తుంగతుర్తిలో ఎమ్మె ల్యే మందుల సామేలు అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, అదేవిధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై అసెంబ్లీలో త్వరలో చట్టం తేనుందన్నారు. ఎస్సీ రిజర్వేషన్లు పెంచాలనే డిమాండ్ ఉందని, 2026 జనాభా లెక్క ల ప్రకారం ఎస్సీలకు రిజర్వేషన్లు పెంచుతామన్నారు. రాష్ట్రంలో అర్హులై న ప్రతి ఒక్కరికీ తెల్లరేషన్ కార్డు అందజేస్తామని, అదేవిధంగా త్వరలో సన్నబియ్యం పంపిణీ చేస్తామన్నారు. బీసీ కులగణనపై కొన్ని ప్రతిపక్షాలు అపోహలు సృష్టిస్తున్నాయని, 1.03 లక్షల మంది ఉద్యోగులు, 76 వేల డేటా ఎంట్రీ ఆపరేటర్లతో రూ.160కోట్ల వ్యయంతో సామాజిక సర్వే నిర్వహించి కులగణన చేశామన్నారు. ఇది శాస్త్రీయంగా ఖచ్చితంగా నిర్వహించబడిందని, తప్పుదోవ పట్టించే ప్రచారం నమ్మవద్దన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం తన స్వస్థలమని నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానన్నారు. ఎస్సారెస్పీ, దేవాదుల ప్రాజెక్టుల ద్వారా

మిగతా 7లో..

## తెలంగాణ హిస్టరీ కేసీఆర్.. ఫ్యూచర్ కూడా కేసీఆరే..




3లో..

## రూటు మారనున్న ట్రిబుల్ ఆర్ జాతీయ రహదారులు?

- మరనున్న దక్షిణ భాగం ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్?
- అమనగల్ నుండి కడ్తాల్.. చేవెళ్ల నుండి మన్నెగూడ?
- ఉత్తరభాగం డిపిఆర్‌లో ట్రాఫిక్ పై సమగ్ర వివరాలు పొందు పరచలేదన్న కేంద్రం?
- ఉత్తర భాగం ట్రిబుల్ ఆర్ సమగ్ర రీ సర్వే అనంతరమే డిపిఆర్‌పై నిర్ణయం?
- ఉత్తరభాగం రైతులలో రేకెత్తుతున్న ఆశలు
- 28కిలోమీటర్ల నుండి 40 కిలోమీటర్‌ల మేర పెంచుతామన్న బిజెపి నేతల వాగ్దానాన్ని నిలబెట్టుకుంటారా?

7లో..




టైమ్స్ ఆఫ్ వార్త : ప్రత్యేక ప్రతినిధి

# ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం..

- అసెంబ్లీలో ఇప్పటిదాకా చెప్పింది సగమే
- హైదరాబాద్‌తో సమానంగా వరంగల్‌ను అభివృద్ధి చేస్తాం
- లక్ష కోట్లు దోచుకున్నోడు.. టీవీ, పేపర్లు పెట్టినోడు..
- ప్రజల రక్తం తాగినోడు జాతిపిత ఎట్లయితడు?
- మహాత్ముడికి.. మందు లేనిదే లేవని కేసీఆర్‌కు పోలికా?
- తెలంగాణ జాతిపిత.. కొండా లక్ష్మణ్ బాపూజీ, జయశంకర్
- పదేళ్లలో కేసీఆర్ రూ.8.29 లక్షల కోట్ల అప్పులు చేస్తే..
- 15 నెలల్లో రూ.1.53 లక్షల కోట్ల అసలు, మిత్తి కట్టాం
- కాంగ్రెస్ ప్రాజెక్టులపై దమ్ముంటే కేసీఆర్ చర్చకు రావాలి
- స్టేషన్ ఘన్‌పూర్ బహిరంగసభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

ఎన్ని కష్టాలు ఉన్నా ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు అమలు చేసే ప్రయత్నం చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. రాష్ట్రంలో 150 కోట్ల మంది ఆడబిడ్డలు ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించుకున్నారనీ, దానికోసం ఆర్టీసీకి ప్రభుత్వం రూ. 5005 కోట్లు ఇచ్చిందని తెలిపారు. 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్లు ఉచిత కరెంటు ఇస్తున్నామన్నారు. రూ.20 వేల 610 కోట్ల సొమ్ముతో రైతు రుణమాఫీ చేశామన్నారు. నిరుద్యోగ యువకులకు 57,946 ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. అసెంబ్లీలో కేసీఆర్ చేసిన పాపల చిట్టా చెప్పా. అది కేవలం ఇంటర్వెల్ మాత్రమే. అసెంబ్లీ సమావేశాలు పూర్తయ్యేలోపు మొత్తం చిట్టా విప్పి, ప్రజల ముందు పెడతానని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. ధనిక రాష్ట్రంగా తెలంగాణను కేసీఆర్‌కు అప్పగిస్తే దాన్ని దివాళా రాష్ట్రంగా తమకు అప్పగించారని తెలిపారు. పదేండ్లలో ఆయన చేసిన అప్పు రూ. 8 లక్షల 29 వేల కోట్లు కాగా, తాము అధికారంలోకి వచ్చాక అసలు, మిత్తి కలిపి రూ. 1 లక్ష 53 వేల కోట్లు చెల్లించామని చెప్పారు. ఆ డబ్బులే ఉండుంటే ఇల్లు లేని పేదలందరికీ ఇండ్లు కట్టించి ఇవ్వొచ్చునీ, మరో 70 లక్షల మందికి రైతు రుణమాఫీ చేయొచ్చని అన్నారు. జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్‌లో రూ.800 కోట్ల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆదివారంనాడాయన శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా శివునిపల్లిలో జరిగిన 'ప్రజాపాలన-ప్రగతి బాట' బహిరంగసభలో మాట్లాడారు. అధికారం ఉంటే తప్ప కేసీఆర్ ప్రజల్లోకి రాలేరా అని ప్రశ్నించారు. ఆయన బయటకు రాకుండా కొడుకు, అల్లుడిని ఊరి మీదకు వదులుతున్నాడని విమర్శించారు. జనంలోకి రానప్పుడు ఆయనకు ప్రతిపక్ష హౌదా, జీతభత్యాలు ఎందుకని అడిగారు. క్యాప్సికం పండిస్తే కోట్లు వస్తాయన్న కేసీఆర్.. ఆ టెక్నిక్ ఏమిటో ప్రజలకు చెప్పాలని వ్యంగ్యంగా అన్నారు. వ్యవసాయంలో ఆయన లక్ష కోట్ల సంపాదన నైపుణ్యం ఏంటో వివరించాలని కోరారు. వెయ్యి మంది యువకుల్ని ఆయన ఫామ్ హౌస్‌కు పంపిస్తామనీ, ఆ టెక్నిక్‌లు ఏంటో వారికి నేర్పించాలన్నారు. కేసీఆర్ తెలంగాణ జాతిపిత అని హరీశ్‌రావు అనడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన ఎవరికి జాతిపిత అని ప్రశ్నించారు. మందు వాసన లేనిదే కేసీఆర్ నిద్ర లేవరని అన్నారు. తెలంగాణకు జాతిపిత అంటే కొండా లక్ష్మణ్ బాపూజీ, జయశంకర్ వంటి వారు అవుతారే తప్ప, రూ. లక్ష కోట్లు దోచుకున్నోడు.. తాగుబోతోడు.. తెలంగాణ ప్రజల రక్తం తాగినోడు ఏనాటికీ జాతిపిత కాబోడని తీవ్రంగా ధ్వజమెత్తారు. పదేండ్లు అధికారంలో ఉండికూడా ప్రొఫెసర్ జయశంకర్ సొంత గ్రామాన్ని రెవెన్యూ గ్రామం చేయలేకపోయారనీ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాకే రెవెన్యూ గ్రామంగా చేశామని తెలిపారు. ఎమ్మెల్యేగా, ప్రతిపక్ష నేతగా కేసీఆర్ నెలకు రూ.3.92 లక్షల చొప్పున ఇప్పటివరకు రూ.58లక్షల ప్రభుత్వ ధనాన్ని జీతభత్యాలుగా తీసుకున్నారనీ, అసెంబ్లీకి మాత్రం రావట్లేదని ఎద్దేవా చేశారు. జీతం తీసుకొని పని చేయకపోతే ప్రశ్నించకుండా ఎలా ఉంటామన్నారు.

ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా..! : కాంగ్రెస్ పార్టీ ఏ ప్రాజెక్టు కట్టిందంటూ బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు చేసిన విమర్శలకు సీఎం కౌంటర్ ఇచ్చారు. ప్రాజెక్టుల గురించి చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. నాగార్జునసాగర్, శ్రీశైలం, శ్రీరాంసాగర్ ప్రాజెక్టులు ఎవరి హయాంలో కట్టారో తెల్వదా.. వాటిపై చర్చకు సిద్ధమా అంటూ కేసీఆర్‌కు సవాల్ విసిరారు. కేసీఆర్ హయాంలో కాంట్రాక్టర్లకు రూ.40వేల కోట్ల బిల్లులు చెల్లించకుండా, పెండింగ్ పెట్టి పోయారనిచెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని హామీల అమలును వాయిదా వేయబోమని స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని, వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు పదేండ్ల పాలనలో క్లియరెన్స్ ఎందుకు

మిగతా 7లో..



# అబద్ధాలకు రేవంత్ బ్రాండ్ అంబాసిడర్

**కృష్ణాజలాలు, పాలమూరు అభివృద్ధిపై పచ్చి అబద్ధాలు**

**మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఏ హరీష్ రావు**

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా మారారని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఏ హరీష్ రావు మండిపడ్డారు. కెసిఆర్ 10 ఏళ్లు రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా చేసి దేశానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. అలాంటి వ్యక్తిపై రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. రానే రాదు అనుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన వ్యక్తి చావు కోరే రేవంత్ రెడ్డికి సంస్కారం ఉందా..? అని ప్రశ్నించారు. కెసిఆర్‌ను మార్చురీకి వెళ్ళాలి అని కోరుకున్న రేవంత్ ఒక్కో రోజులోనే మాట మార్చి బిఆర్ఎస్ పార్టీని అన్నానని అన్నారని పేర్కొన్నారు. ఎల్ఆర్ఎస్ విషయంలో, ఫార్మా సిటీ భూముల విషయంలో రోజుకో మాట మార్చారని గుర్తు చేశారు. చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్‌ను మార్చురీకి పంపుతా అనడం ఏంటి..? అని నిలదీశారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్న జానారెడ్డిని కెసిఆర్ గౌరవించారనే విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం బిఆర్ఎస్ నేతలతో కలిసి హరీష్‌రావు మీడియా సమావేశం నిర్వహించారు. అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. ఫార్మా సిటీ భూముల విషయంలో తాము అధికారంలోకి వస్తే వారి భూములు తిరిగి ఇస్తామని రైతులకు చెప్పారని, ఇప్పుడు ఫోర్త్ సిటీ పేరుతో మరో 15 వేల ఎకరాలు సేకరిస్తున్నారని ధ్వజమెత్తారు. మరి ఇప్పుడు కాంగ్రెస్ నేతలను ఏమనాలని అడిగారు. ఫార్మా సిటీ భూములను తిరిగి రైతులకు ఇవ్వాలని, లేకపోతే ఫార్మా సిటీ నిర్మాణం చేసి యువతకు ఉద్యోగాలు కల్పించాలని సూచించారు.

కెసిఆర్ జాతిపిత అయితే రేవంత్‌రెడ్డి బూతుపిత : రాష్ట్రానికి కెసిఆర్ జాతిపిత అయితే రేవంత్‌రెడ్డి బూతుపితగా పేరు తెచ్చుకున్నారని హరీష్‌రావు ఎద్దేవా చేశారు. కెసిఆర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను శనివారం శాసనసభలో రేవంత్‌రెడ్డి మార్చారని ఆరోపించారు. సిఎం రేవంత్ రెడ్డి వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. దీనికి సిఎం రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ పెద్ద మనసుతో క్షమిస్తారన్నారు.

మిగతా 7లో..

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com

జనరల్ న్యూస్
GENERAL NEWS

సోమవారం,
17-03-2025



## ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కాన్షిరాం జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ధర్మ సమాజ్ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు మహిపాల్ ఆధ్వర్యంలో రాజ్యాధికార చిహ్నం కాన్షిరాం 91వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో బహుజన యుద్ధ వీరుడు మాన్యశ్రీ కాన్షిరాం 91వ జయంతి కార్యక్రమనికి డీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి సుమన్ మహారాజ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మహనీయుల ఆశయ సాధన కోసం కృషి చేసిన అంబేద్కర్ ఉద్యమానికి ఆచరణాత్మక వాది కాన్షిరాం అని ఓట్లు హమారా, సీట్లు తుమారా అని అట్టడుగు అణగారిన వర్గాలకు రాజ్యాధికారం అందించిన మహా నాయకుడు అని కాన్షిరాం రాజకీయ పోరాటాన్ని వివరించారు. కాన్షిరాం ఉద్యమాన్ని తెలంగాణలో విశారదన్ మహారాజ్ ఆధ్వర్యంలో ముందుకు సాగుతోందన్నారు. తెలంగాణలో బహుజన రాజ్యాధికారం సాధించడమే కాన్షిరాంకు ఇచ్చే ఘనమైన నివాళి అని, ధర్మ సమాజ్ పార్టీ 2వ వార్షికోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ప్రేమ్, జిల్లా నాయకులు ప్రశాంత్, మురళి, రమేష్, అన్ని మండలాల అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేటీఆర్ కు దురాహంకారం వారసత్వం నుంచే వచ్చింది

- దళిత స్పీకర్ ను అవమానించేలా మాట్లాడిన జగదీష్ రెడ్డి
- దానిని సమర్ధించిన కేటీఆర్ వెంటనే క్షమాపణ చెప్పాలీ
- దళిత గిరిజనులపై వివక్ష చూపితే పాతాళానికే
- అధికారం పోయిన 14 నెలలుగా కేటీఆర్ వ్యాఖ్యలు అవమానించేలా ఉన్నాయి
- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి
- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేటీఆర్, జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మలు దగ్ధం





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

గత పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని ఏలిన కల్వకుంట కుటుంబానికి చెందిన కేటీఆర్ కు దురహంకారం వారసత్వంగా వచ్చిందని నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశంలో అసెంబ్లీ దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, నూడా ఛైర్మన్ కేశ వేణు ఆధ్వర్యంలో కేటీఆర్, జగదీశ్ రెడ్డి ఇద్దరి దిష్టిబొమ్మలు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో కేసీఆర్, బిఆర్ఎస్ పార్టీ దళితులను గిరిజనులను బీసీలను అవమానిస్తూనే ముందుకు వెళ్లిందని, ప్రస్తుతం అసెంబ్లీలో కేటీఆర్ బరితెగించి తన ఎమ్మెల్యేలతో కలిసి దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని మానాల మోహన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. మున్ముందు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే గుణపాఠం చెప్తామని, దళితులు, గిరిజనులు మీ అంతు చూస్తారని హెచ్చరించారు. ఖబడ్దార్ కేటీఆర్ గత 14 నెలలుగా అధికారం పోయిన నుంచి కేటీఆర్ మాట్లాడుతున్న మాటలు అందరినీ అవమానించేలా ఉన్నాయని, మీ శాసనసభ్యుడు స్పీకర్ ను అవమానించి మాట్లాడితే దానిని నువ్వు సమర్థించడం అనేది కెసిఆర్ నుంచి నీకు వచ్చిన దురహంకా రమేనని, రాబోయే కాలంలో దళితులు గిరిజనులు మిమ్మల్ని మరింత పాతాళానికి తొక్కుతారని, వెంటనే స్పీకర్ పై అనుచిత వాక్యాలు చేసిన జగదీష్ రెడ్డి దానిని సమర్థించిన కేటీఆర్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డీ రాజారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, మాజీ పీసీసీ కార్యదర్శి రామ్ భూపాల్, మాజీ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గోపి, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణు రాజ్, జిల్లా ఓబీసీ అధ్యక్షుడు నరేందర్ గౌడ్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు యాదగిరి, జిల్లా ఫిషెర్మన్ అధ్యక్షుడు శ్రీనివాస్, నగర ఎస్సీ సెల్ అధ్యక్షుడు వినయ్, లవంగ ప్రమోద్, అయ్యూబ్, అవీణ్, బింగి మధు సుధన్, మహిళా కాంగ్రెస్ నాయకులు పోల ఉష, విజయలక్ష్మి, అపర్ణ, జగడం సుమన్, అంతరెడ్డి విజయపాల్ పాల్గొన్నారు.

## ఎస్ ఎస్సి ప్రతిభ పరీక్షలో రిషితకు 5వ ర్యాంక్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

యు ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పదవ తరగతి ప్రతిభ పరీక్ష పోటీల్లో అభ్యాస స్కూల్ కు చెందిన సందు రిషిత 5వ ర్యాంక్ సాధించింది. భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ నిజామాబాద్ ఆధ్వర్యంలో ఎస్ ఎస్ సి విద్యార్థులకు ప్రతిభా పరీక్ష పోటీలు నిర్వహించారు. జిల్లా వాప్తంగా 10వ తరగతి ప్రతిభ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విజేత విద్యార్థిని, విద్యార్థులకు డి ఈ ఓ ముఖ్యఅతిధిగా హాజీరై బహుమతలు అందజేశారు. జిల్లా వాప్తంగా ఉన్నారు 3వేల మంది విద్యార్థులు ఈ పోటీ పరీక్షలో పాల్గొన్నారు. అందులో 32 మంది విద్యార్థులు ప్రతిభ కనబర్చినారు. ఇందులో భాగంగా అభ్యాస స్కూల్ విద్యార్థులు సందు రిషిత 5వ ర్యాంక్ సాధించి ప్రతిభ చాటారు.

# విమానం అత్యవసర ల్యాండింగ్.. 73 మంది సేఫ్



హైదరాబాద్: శంషాబాద్ ఎయిర్‌పోర్టులో విమానం అత్యవసర ల్యాండిగ్ అయింది. కౌలాలంపూర్ నుంచి వస్తున్న ఎయిర్ ఏషియా విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో పైలట్ ఎటిసికి సమాచారం అందించారు. దీంతో విమానాన్ని సురక్షితంగా ల్యాండింగ్ చేశారు. 73 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. ఈ ఘటనపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది. కాగా, కొద్ది రోజుల క్రితం శంషాబాద్ విమానాశ్రయంలో తృటిలో ప్రమాదం తప్పిన విషయం తెలిసిందే. గోవా నుంచి శంషాబాద్ మీదుగా విశాఖపట్నం వెళ్తున్న విమానం ల్యాండింగ్‌కి అనుమతిచ్చారు. కానీ, ఆ విమానం ల్యాండింగ్ అవుతున్న సమయానికి మరో విమానం టేకాఫ్ అవుతుండడాన్ని పైలట్ గమనించి వెంటన విమానాన్ని తిరిగి టేకాఫ్ చేశాడు. దీంతో వెను ప్రమాదం తప్పింది

## ఎడపల్లిలో ఘనంగా పోచమ్మ తల్లికి బోనాలు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





శనివారం నుండి రేణుకా ఎల్లమ్మ మారు పండగ ఉత్సవాలు ప్రారంభం అయ్యా యని ఎడపల్లి కౌండిన్య గౌడ సంఘం సభ్యులు తెలిపారు. ఇందులో భాగంగా ఆదివారం ఎడపల్లి మండల కేంద్రంలోని శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయం వద్ద మారు పండగలో భాగంగా పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. పెద్ద ఎత్తున గౌడ సంఘం సభ్యులు, మహిళలు బోనాలతో పోచమ్మ ఆలయానికి బాజాబజంత్రిలతో చేరుకొని సమర్పించారు. నేడు ఉదయం పుట్టకు ధని పోయడం, సాయంత్రం లంద దగ్గరకు పోవడం, రాత్రికి ఎల్లమ్మకు బోనాలు తీయడం, అన్నదానం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుంతుందని కౌండిన్య సంఘ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు, మహిళలు భారీగా పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి చేయూతనందించిన ఆదె ప్రవీణ్ కుమార్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రస్తుత రంజాన్ మాసంలో ఆర్థిక ఇబ్బందులతో పస్తులు ఉంటున్న ఓ పేద కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆదె ప్రవీణ్ కుమార్ చేయూతనందించి ఆసరాగా నిలిచాడు. సైతం ఆయన ఇలాంటి మానవత దృక్పథంతో సహాయ సహకారాలు అందించిన ప్రవీణ్ మరోసారి దయర్థా హృదయాన్ని చాటుకున్నాడు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సర్వ సమాజ్ కమిటీ కో కన్వీనర్ ఆదే ప్రవీణ్ కుమార్. ఇటీవల షేక్ సల్మాన్ అనే వ్యక్తి ఓ వాట్సాప్ గ్రూప్ లో తాను, తన కుటుంబం ఆకలితో ఈ పవిత్రమైన రంజాన్ మాసంలో పస్తులుంటు న్నామని, మీకు తోచిన సహాయం అందించాలని కోరడంతో తక్షణమే ఆ మెసేజ్ కు స్పందించిన ఆదె ప్రవీణ్ కుమార్ వారికీ నెలన్నరకు సరిపడ అత్యవసర సరుకులను అందించడంతో పాటు ఆర్థిక సహాయాన్ని అందజేసి ఆ పేద కుటుంబాన్ని ఆత్మీయంగా ఆదుకున్నారు. తోటి వారి ఆకలిని తీర్చే ఈ మంచి కార్యక్రమంలో ఈర్ల శేఖర్, వేముల దేవిదాస్, స్వర్గం రమేష్, పాశకంటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామ మందిరానికి విరాళం అందజేసిన శరత్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

రెంజల్ మండలం సాటపూర్ గ్రామంలో నిర్మిస్తున్న రామ మందిరం నిర్మాణంలో బోధన్ మాజీ కౌన్సిలర్ శరత్ రెడ్డి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఆలయంలో బేస్ గ్రానైట్ కొరకు సహాయం అందజేశారు. శరత్ రెడ్డి బోధన్ లో కొన్ని సంవత్సరాలుగా నిరు పేదల కోసం ఐదు రూపాయల భోజనం వసతి కల్పిస్తున్నారు. ఆదివారం రామ మందిరం కమిటీ సభ్యులకు ఇరవై ఒక్క వేలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆ భగవంతుని ఆశీస్సులు శరత్ రెడ్డి పై నిండుగా ఉండాలని కోరారు.

## శ్రీనిధి ఇన్సూరెన్సు కోసం విచారణ చేసిన అధికారులు



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని జమ్లం గ్రామంలో నీనే రాజమణి అనే (55) అనే మహిళ బహిర్భూమికి వెళ్ళి ప్రమాదవశాత్తు స్థానిక గ్రామ చెరువులో పడి మృతి చెందింది. ఈ మేరకు సదరు మహిళ గ్రామంలోని ఓ సంఘంలో సభ్యురాలై ఉండడంతో ఇన్సూరెన్సు కోసం విచారణలో భాగంగా ఆదివారం సంబంధిత అధికారులు విచారణ చేపట్టారు. ఇందులో భాగంగా స్త్రీ నిధి రీజనల్ మేనేజర్ రాందాస్, అసిస్టెంట్ మేనేజర్ జీ. రాణిలు ఎంక్వయిరీ కోసం గ్రామానికి విచ్చేసి వివరాలు సేకరించారు. విచారణ అనంతరం నివేదికలు ఉన్నతధికారులకు పంపడం జరుగుతుందని ఎడపల్లి ఎపిఎం గంగారాం తెలిపారు. వీరి వెంట విఓఏ అలేఖ్య, అధ్యక్షులు సవిత, సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.

# మన తెలంగాణ భాష మనకు గర్వకారణం

- తెలంగాణ భాషలో మరింత విస్తృతంగా సాహిత్య సృజన జరగాలి
- తెలంగాణ భాషలో కవితలు, కథల పోటీల
- పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ కవిత



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

మన తెలంగాణ భాష మనకు గర్వకారణమని, తెలంగాణ భాషను ముందు తరాలకు అందించడం మన ధ్యేయం కావాలని గౌరవ శాసనమండలి సభ్యురాలు, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. హైదరాబాదులోని తన నివాసంలో హరిదా రచయితల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ భాషలో కవితలు మరియు కథల పోటీలకు సంబంధించిన పోస్టర్ ను ఎమ్మెల్సీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ .తెలంగాణ భాషలో రాసే కవితలు, కథలతో మనుగడలో లేని తెలంగాణ పదాలు, సామెతలు, నుడికారాలు వెలుగులోకి వచ్చి తెలంగాణ అస్తిత్వం ఘనంగా నిలబడుతుందని ఆకాంక్షించారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రపంచంలో ఎక్కడ నివసిస్తున్న తెలంగాణ భాషలో కవితలు కథలు రాసేవారికి ఇది గొప్ప అవకాశం అని అన్నారు. ఈ బృహత్కార్యాన్ని తలపెట్టిన హరిదా రచయితల సంఘాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఉత్తమ కవితలను, కథలను పంపించి కవులు, రచయితలు పోటీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మే 30లోగా కథలు, కవితలు జిమెయిల్ కు పంపాలి... గణపురం ఈ కార్యక్రమంలో హరిదా రచయితల సంఘం అధ్యక్షుడు ఘనపురం దేవేందర్ మాట్లాడుతూ తెలంగాణ భాషలో కవితలు, కథలు రాసి మే 30వ తేదీ లోపు కు జిమెయిల్ చేయాలని, వివరాలకు 9948032705 నెంబర్ కు ఫోన్ చేసి సంప్రదించాలని కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో హరిదా రచయితల సంఘం అధికార ప్రతినిధి నరాల సుధాకర్, తెలంగాణ జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగు నవీన్ ఆచారి, రామ్ స్మృతిక తదితరులు పాల్గొన్నారు.

## టచ్ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీతో ఉచిత వైద్య సేవలు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని టచ్ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ పథకంతో ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం జరుగుతుందని ఆసుపత్రి యాజమాన్యం ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు మెరుగైన వైద్యం పొందాలనే లక్ష్యంతో ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచిత వైద్య సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. గుండె సంబంధిత చికిత్సలు, యూరాలజీ విభాగంలోని అన్ని రకాల సర్జరీలు, జనరల్ సర్జరీలు ఆరోగ్యశ్రీ కింద పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉన్నాయన్నారు. గుండె సంబంధించిన చికిత్సలైనా ఆంజియోగ్రామ్, ఆంజియోప్లాస్టీ, ఇతర హృద్రోగ చికిత్సలు, యూరాలజీ సర్జరీలైనా మూత్రపిండ రాళ్లు, ప్రొస్టేట్ సమస్యలు, మూత్ర సంబంధిత అన్ని రకాల చికిత్సలు, జనరల్ సర్జరీలైనా అన్ని రకాల ఆపరేషన్లు, సాధారణ వైద్య చికిత్సలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# ప్రతిభ పోటీలను స్ఫూర్తిగా తీసుకొని వార్షిక పరీక్షలకు సిద్ధపడాలి

**జిల్లా విద్యాశాఖ అధికారి పార్శి అశోక్**

**యుఎస్ఎఫ్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు అభినందన సభ**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ






యు ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రతిభా పరీక్ష పోటీలలో ఉత్తమ ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులంతా అంతకు రెట్టింపు ప్రతిభ నైపుణ్యతను ప్రదర్శించి 10వ తరగతి వార్షిక పరీక్షలకు సిద్ధపడాలని జిల్లా విద్యాశాఖ అధికారి పార్శి అశోక్ సూచించారు. యుఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గత నెల 16న నిర్వహించిన పదవ తరగతి ప్రతిభా పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో అభినందన సభ నిర్వ హించి బహు మతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్ ముఖ్య అతిథిగా హాజర య్యారు. యుఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం విద్యార్థుల్లో ఉన్న సృజ నాత్మకతను వెలికి తీసే విధంగా ప్రతిభా పరీక్షలు నిర్వహించడం అభినంద నీయమని అన్నారు. అదే విధంగా ఈ ప్రతిభా పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు అందరూ రానున్న వార్షిక పరీక్షల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరచాలని సూచించారు. అదే విధంగా ఈ బోర్డు పరీక్షలను ప్రశాంత వాతావరణంలో వ్రాయాలని, ఉజ్వల భవిష్యత్తుకు మొదటి మెట్టుగా ఈ పదవ తరగతి దోహద పడు తుందన్నారు. కాబట్టి విద్యార్థులందరూ ఇప్పుడున్న సమయాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని తెలియజేశారు. అనంతరం మాజీ విద్యార్థి సంఘ నాయకులు, అడ్వకేట్ అన్వేష్ మాట్లాడుతూ విద్యార్థి సంఘాలుగా విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాటాలే కాకుండా ఇలాంటి ప్రతిభా పరీక్షలు నిర్వహించి విద్యార్థులను ఎప్పుడు ప్రోత్సహించడం జరుగు తుందని, అందులో యుఎస్ఎఫ్ విద్యార్థి సంఘం చురుకైన పాత్ర పోషిస్తుందని కొనియాడారు. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పెద్ద సూరి మాట్లాడుతూ గత నెల 16వ తేదీన జిల్లా వ్యాప్తంగా దాదాపు 3వేల మంది విద్యార్థులతో యూఎస్ఎఫ్ఐ ప్రతిభా పరీక్షను నిర్వహించడం జరిగిందని, ఆ పరీక్షల్లో వివిధ పాఠశాలల నుంచి సుమారు 40 మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి బహుమతికి ఎంపికయ్యారన్నారు. అదేవిధంగా యుఎస్ఎఫ్ఐ అధ్యయనం, ఐక్యత, పోరాటం అనే నినాదాలతో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహిస్తూనే విద్యార్థుల్లో భయాన్ని పోగొట్టడానికి, సృజనాత్మకతను వెలికి తీయడానికి, మానసిక ఉల్లాసాన్ని కల్పించడానికి అవగాహన సదస్సులు, ప్రతిభ పరీక్షలు, క్రీడలు, వ్యాసరచన పోటీలు, మహనీయుల జీవిత చరిత్రల పై సెమినార్లు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ నగర అధ్యక్ష కార్యదర్శులు గణేష్ పోషమైన మహేష్, యుఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు దుర్గా, వేణు, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి వేడుకలను జయప్రదం చేయండి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని మారుతి నగర్ లోని అభయాంజనేయ స్వామి ఆలయంలో ఏప్రిల్ 6న నిర్వహించు శ్రీరామనవమి వేడుకలకు ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై, జయప్రదం చేయాలని ఆలయ కమిటీ చైర్మన్ బండి సదానందం యాదవ్ కోరారు. ఆదివారం ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీరామనవమి వేడుకలను విజయవంతం చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా శ్రీరామనవమి వేడుకలతో పాటు, గుడికి అత్యవసర మరమ్మతులపై చర్చించి, పనుల నిర్వహణకు ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## గ్రూప్ 1 అభ్యర్థుల అనుమానాలను నివృత్తి చేయాలి

**బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

గ్రూప్ 1 పరీక్షలు, ఫలితాలపై అభ్యర్థులు లేవనెత్తుతున్న అనుమానాలను ప్రభుత్వంతో పాటు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నివృత్తి చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షల్లో జరిగిన అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో 11 విశ్వవిద్యాలయాల విద్యార్థులు ప్రతినిధులు ఆదివారం బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలిసి చర్చించారు. వ్యక్తపరుస్తున్న అనుమానాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని, శాసనమండలిలో ఈ అంశాన్ని లేవనిత్తాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ. పేపర్ల మూల్యాంకనంలో తెలుగు మీడియం అభ్యర్థులకు అన్యాయం జరిగిందని విద్యార్థులు తన దృష్టికి తీసుకు వచ్చారని తెలిపారు. ట్రాన్స్లేషన్ సమస్య వల్ల ప్రొఫెసర్లు, డిగ్రీ కాలేజ్ లెక్చరర్లు సరిగ్గా మూల్యాంకనం చేయలేకపోయారని, తద్వారా మార్కుల్లో వ్యత్యాసాలు ఏర్పడ్డాయని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. గ్రూప్ 1 పరీక్షల్లో ప్రిలిమ్స్ కి ఒక హాల్ టికెట్ నంబరు, మెయిన్స్ కి మరొక హాల్ టికెట్ నంబరు కేటాయించడం వల్ల విద్యార్థులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని ప్రస్తావించారు. ఇటీవల పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసిన గ్రూప్ 2 ఫలితాల్లో దాదాపు 13 వేల మంది అభ్యర్థుల ఫలితాలు వెల్లడించలేదని, ఏ కారణం చేత ఆ 13వేల మందిని ఇన్వాలిడ్గా ప్రకటించిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డాక్టర్ సత్య, గౌతమ్, విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు డాక్టర్ ఎల్చాల దత్తాత్రేయ, బొడ్డపల్లి లింగం, అశోక్ యాదవ్, మంథని మధు, కేయూ నుంచి శరత్ గౌడ్, గ్రూప్ 1 అభ్యర్థులు సింధు రెడ్డి, అనూష, సత్యవతి, రవీందర్ రాథోడ్, క్రాంతి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అనుచిత వాఖ్యాలకు నిరసనగా దిష్టి బొమ్మ దహనం



టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్

ఈరోజు మాక్లూర్ మండల కేంద్రంలో ఆర్మూర్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ రథసారథి పొద్దుటూరి వినయ్ రెడ్డి, మరియు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు మొన్న అసెంబ్లీ సమావేశాలలో తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ పైన టిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి మాట్లాడిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మాక్లూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి ప్రకాష్ ఆధ్వర్యంలో జగదీశ్వర్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. దళిత స్పీకర్ను ఏకవచనంతో మాట్లాడిన జగదీశ్వర్ రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిని దళితుడిని చేస్తానన్న కెసిఆర్ లకు దళితుల పట్ల ఎంత చిన్నచూపు ఉందో తెలంగాణ ప్రజలు గమనించాలి. రాష్ట్ర మంత్రిగా, ఎమ్మెల్యేగా పదవులు అనుభవించిన జగదీశ్వర్ రెడ్డి, తెలంగాణ కోట్ల ప్రజలు చూస్తున్న అసెంబ్లీ సమావేశాలలో దళిత స్పీకర్ పై చేసిన వ్యాఖ్యలు వెంటనే ఉపసంహరించుకొని క్షమాపణ చెప్పాలని , మాక్లూర్ మండల కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు. దళితులని మొదటి సీఎం, దళితులకు మూడెకరాల భూమి, దళితులను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని తప్పుడు మాటలతో 9 సంవత్సరాలు అధికారం అనుభవించిన కెసిఆర్, అధికారం కోల్పోయిన తర్వాత టిఆర్ఎస్ నాయకులు మనస్థాపంతో అసెంబ్లీలో బయట సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన చూసిన తర్వాత ఓర్వలేక, కాంగ్రెస్ నాయకులు స్పీకర్ పైన మతిభ్రమించి మాట్లాడుతున్నారు ఖబర్దార్ జగదీశ్వర్ రెడ్డి మీరు తక్షణమే స్పీకర్ కి క్షమాపణ చెప్పకపోతే రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులంతా మీ ఇండ్లను ముట్టడిస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నిజాంబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, మాక్లూర్ సొసైటీ, చైర్మన్ భూరోళ్ల అశోక్ , జాఫర్ మాక్లూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్, ఆరిఫ్, పరశురాం, జైల్ సింగ్, ఆరిఫ్, సందీప్, చిన్న, నాయకులు కార్యకర్తలు యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ హిస్టరీ కేసీఆర్.. ఫ్యూచర్ కూడా కేసీఆరే..

**రేవంత్ రెడ్డి గారూ.., రాసి పెట్టుకోండి.., మీరు కేసీఆర్ కు ఏ రకంగానూ సరితూగరు**

**ముఖ్యమంత్రి మాట్లాడితే ఏ సర్టిఫికెట్ తెచ్చుకొని వినాల్సిన దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడింది**

**అబద్ధాలు చెప్పి తిట్లు తిని పాపాన్ని మూటగట్టుకోకండి**

**ఇఫ్తార్ విందులో సీఎం రేవంత్ రెడ్డి పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఫైర్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి





తెలంగాణ హిస్టరీ, తెలంగాణ ఫ్యూచర్ రెండు కూడా బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆరే అని ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తేల్చి చెప్పారు. తానే తెలంగాణ ఫ్యూచర్ అని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి పై ఎమ్మెల్సీ కవిత తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నేను స్టేట్ ఫ్యూచర్ అని రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నారు. రేవంత్ రెడ్డి గారూ.... రాసి పెట్టుకోండి.. తెలంగాణ హిస్టరీ కెసిఆర్. తెలంగాణ ఫ్యూచర్ కూడా కేసీఆరే. కెసిఆర్ కు మీరు ఏ రకంగానూ సరితూగరని అన్నారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఆదివారం నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ... తమకు తెలంగాణ అంటే టాస్క్ అని, ఇతరులకు తెలంగాణ అంటే రాజకీయం అని తెలిపారు. కెసిఆర్ అంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భయపడుతున్నారని, నిద్రలో కూడా కేసీఆర్ కేసీఆర్ అంటున్నారని అన్నారు. రైతుబంధు ఇవ్వను కానీ రఫ్ గా మాట్లాడతా, రుణమాఫీ చెయ్యను కానీ బాగా రుబాబుగా మాట్లాడతా, సాగునీరు ఇవ్వను కానీ సోది ముచ్చట్లు అన్నీ చెబుతా, ఉద్యోగాలు ఇవ్వను కానీ ఉట్టి మాటలు చెబుతా, కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం ఇవ్వను కానీ తుఫెల్ మాటలు చెబుతాను అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటున్నారని ఎద్దేవా చేశారు. గౌరవ మర్యాదలు అనేటివి కొనుక్కుంటే వచ్చేవి కావని, మన నడవడిక, మాటతీరు, పని పేరు బట్టి ఉంటుందని హితవు పలికారు. కెసిఆర్ మాట్లాడితే ఏం మాట్లాడుతున్నారో అని ప్రజలు టీవీలను ఆన్ చేస్తారని, కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు టీవీని మ్యూట్ చేసే పరిస్థితి ఏర్పడిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడితే ముందుగానే సెన్సార్ బోర్డు వద్దకు వెళ్లి ఏ సర్టిఫికెట్ తీసుకొని వినాల్సిన దౌర్భాగ్యం ఏర్పడిందని ఎద్దేవా చేశారు. ఈ పవిత్ర రంజాన్ మాసంలో అబద్ధాలు చెప్పి తిట్లు తిని పాపాన్ని మూట కట్టుకోవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సూచించారు. రంజాన్ తోఫాలు ఎందుకు నిలిపివేశారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రంజాన్ సమయంలో మసీదుల సుందరీకరణ కోసం బీఆర్ఎస్ హయాంలో ఒక్కో మసీదుకు రూ. లక్షా ఇచ్చే వాళ్ళమని, కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క మసీదుకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు. ముస్లింల వైపున ఏ పార్టీ నిలుస్తుందో దీన్ని బట్టి తేటతెల్లమైందని తెలిపారు. ముస్లింలకు ఇచ్చిన హామీలు అన్నిటిని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని, తక్షణమే హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిజామాబాద్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ఇఫ్తార్ విందులో జిల్లా పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, బిగాల గణేష్ గుప్తా, మాజీ జెడ్పి చైర్మన్ విట్టల్ రావు, మాజీ ఎమ్మెల్సీ విజీ గౌడ్, మాజీ మేయర్ నీతు కిరణ్, మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి ఆయేషా, మాజీ రెడ్కో చైర్మన్ అలీం, బాన్సువాడ వైస్ చైర్మన్ జుబేర్, బీఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు శిర్ప రాజు, సుజిత్ సింగ్ ఠాకూర్, మాజీ నూడ చైర్మన్ ప్రభాకర్, మాజీ టిఎస్పిఎస్ డైరెక్టర్ సుమిత్రానంద్, ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్, పార్టీ మైనార్టీ నాయకులు నవీద్ ఇక్బాల్, ఇమ్రాన్ శేహజాద్, ఫహీం ఖురేషి, మతీన్, జాగృతి నాయకులు అవంతి రావు, రెహాన్, మైనార్టీ నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రూ.18వేలు ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలి

**19న ఆశా వర్కర్ల సమస్యలపై చలో కలెక్టరేట్ జయప్రదం చేద్దాం**

**కాంగ్రెస్ సర్కార్ ఆశ వర్కర్లకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి**

**పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సమస్యలు పరిష్కరించాలి**

**సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రస్తుతం అసెంబ్లీలో జరుగుతున్న బడ్జెట్ సమావేశాలలో ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18వేలు నిర్ణయించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యాలయంలో ఆశా వర్కర్ల ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి నూర్జహాన్ మాట్లాడుతూ ఆశ వర్కర్ల సమస్యల పైన మార్చ్ 19న కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని జిల్లావ్యాప్తంగా ఆశ వర్కర్లు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. అదేవిధంగా మార్చి 19న ఆశా వర్కర్ల సమస్యలపై జరిగే చలో కలెక్టరేట్ ని జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆశాల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని, బిఆర్ఎస్ కంటే మా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మెరుగైన సౌకర్యాలు కల్పిస్తుందని, ఆశాలకు వేతనాలు పెంచడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పిస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిందన్నారు. ఆశాల ఓట్లతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది కానీ ఆశాల సమస్యలు మాత్రం నేటికీ పరిష్కారం చేయలేదని అసహనం వ్యక్తం చేశారు. ఈ కాలంలో ఆశాలకు ఫిక్సిడ్ వేతనం రూ.18,000లు నిర్ణయం చేయాలని, ఇతర సమస్యలు పరిష్కరంచాలని కోరుతూ జిల్లా ఉన్నతాధికారులకు, జిల్లా వ్యాప్తంగా ఎమ్మెల్యేలకు, మంత్రులకు ఆశాలు అనేకసార్లు వినతిపత్రాల ద్వారా విజ్ఞప్తులు చేశామన్నారు. ఇప్పటికీ నిరంతరం నిరసనలు, పోరాటాలు నిర్వహిస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం చలనం లేనట్లు వ్యవహరిస్తున్నదన్నారు. ఈ పరిస్థితిలో ఆశాల సమస్యల పరిష్కారం కోసం మార్చి 19న చలో కలెక్టరేట్ ట్ ఆశ వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం బడ్జెట్ సమావేశాలలో నిర్ణయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుకన్య, రేణుక, స్వప్న, రాధా, శోభ, గంగామణి, లలిత తదితరులు పాల్గొన్నారు.

## అలీసాగర్ వద్ద పతంజలి యోగ ఆధ్వర్యంలో మట్టి స్నానం

**మట్టిస్నానంలో పాల్గొన్న 400మంది యోగ శిక్షకులు...**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





ఎండాకాలం సందర్భంగా చర్మ సంబంధ సమస్యలు తలెత్తుతాయని అలాగే సోరియసిస్ వంటి దీర్ఘకాలిక, చర్మ సంబంధిత వ్యాధులతో బాధపడేవారు మట్టి స్నానం ఆచరిస్తే చర్మం పై సూక్ష్మ రంధ్రాలు పరిశుభ్రమై చర్మ వ్యాధులు నయమవుతాయని యోగ గురువు ఎక్కొండ ప్రభాకర్ పేర్కొన్నారు. ఎడపల్లి మండలంలోని అలీసాగర్ రిజర్వాయర్ బోటింగ్ పాయింట్ వద్ద పతంజలి యోగ గురువు ప్రభాకర్, కిషన్ ఆధ్వర్యంలో హెూలీ సందర్భంగా ఆదివారం (మడ్ బాత్)మట్టి స్నానం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...రక్షణ చర్యలు చేపట్టకపో వడంతో చర్మ సమస్యలు తలెత్తుతాయని అలాగే దీర్ఘకాలిక చర్మ సంబంధించిన వ్యాధులు బాధపెడుతున్నా మట్టిస్నానం ద్వారా చర్మరోగాలు నివారించుకోవచ్చని వారు తెలిపారు. మట్టి స్నానంలో ఉపయోగించే పుట్ట మట్టిలో వివిధ రకాల వన మూలికలను, గోమూత్రాన్ని కలిపి మృతిక స్నానాకి ఉపయోగిస్తారన్నారు. దీనిద్వారా చర్మ సౌందర్యం పెరిగి కాంతివంతంగా తయారౌతుందన్నారు. చర్మ వ్యాధుల నుండి కాపాడుకోవాలనుకొనే వారు వనమూలికలతో కూడిన మట్టిని శరీరానికి అంతటా రాసుకొని రెండు గంటల పాటు ఎండలో నిలబడి ఈమట్టిస్నానం ఆచరించాలని వారు పేర్కొన్నారు. దీంతో శరీరం మంచి కాంతివంతంగా తయారవడమే కాకుండా చర్మ వ్యాధులు దూరమౌతాయన్నారు. ఈ కార్యక్రమం గత20 సంవత్సరాలుగా కొనసాగిస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతకు ముందు మట్టిస్నానం వద్ద విజయ్ ఆర్య ఆధ్వర్యంలో యజ్ఞం కార్యక్రమం చేపట్టారు. ఇందులో సుమారు 400మంది యోగ సాధకులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో యోగ గురువులు జిలకర కిషన్, యోగ శిక్షకులు ఆంజనేయులు, బాలకిషన్, సూరకిరణ్, రాజారెడ్డి, చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
17-03-2025


# వేసవి ఉపశమన చర్యలు చేపట్టాలి

## కార్మికుల పని వేళలు మార్చాలి




**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

సింగరేణి యాజమాన్యం ఎండాకాలం ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని కార్మికుల సంక్షేమం కోసం తక్షణమే వేసవి ఉపశమన చర్యలు చేపట్టాలని, కార్మికులు ఎండి వేడిమికి వడ దెబ్బ బారిన వాడి అనారోగ్య బారిన పడకుండా ఉండేందుకు కార్మికుల పని వేళలు మార్చాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) మందమర్రి బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ లు డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణంలో యూనియన్ కార్యాలయం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియాలోని వివిధ గనుల కార్మికుల నుండి వస్తున్న ఆదరాభిమానాలపై చర్చించడంతోపాటు కార్మిక సమస్యలపై చర్చించారు. అనంతరం వెంకటస్వామి, రాజేందర్ లు మాట్లాడుతూ, వేసవి ఉపశమన చర్యలలో భాగంగా అన్ని గనులు, విభాగాలలో ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్లను, వాటర్ రిఫ్రిజిరేటర్ లకు మరమ్మతులు నిర్వహించి, కార్మికులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. గుర్తింపు కార్మిక సంఘమైన ఏఐటీయూసీ వేసవి ఉపశమన చర్యల కింద కార్మికుల పని వేళలను మార్చాలని డిమాండ్ చేశారు. ఓసిపి లలో పనిచేసే కార్మికులతో పాటు సిహెచ్పీ లో పని చేసే కార్మికులకు, వర్క్ షాప్, సివిల్ అవుట్ డోర్లో పనిచేసే కార్మికులకు, గనులపై ఎండలో పనిచేసే ప్రతి ఒక్క కార్మికునికి మజ్జిగ ప్యాకెట్లు ఇవ్వాలన్నారు. ఎండవేడికి కార్యాలయాలలో కంప్యూటర్లు మొరాయించే పరిస్థితి ఉన్నందున, యాజమాన్యం కార్యాలయాల్లో ఏసీ ల ఏర్పాటుపై దృష్టి సారించాలని సూచించారు. గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ ఏరియాలో గత మూడు నెలలుగా పాల్గొన్న స్ట్రక్చరల్ సమావేశాలలో ఏ మేరకు సమస్యలు పరిష్కరించాలో కార్మికులకు తెలపాలని డిమాండ్ చేశారు. సిఎండి స్థాయిలో జరిగిన స్ట్రక్చరల్ సమావేశంలో కోలిండియాలో అమలవుతూ, సింగరేణిలో సైతం అమలవుతున్న అలవెన్సులపై ఐటీ మాఫీ ఒప్పందాన్ని అమలు చేయించలేకపోయారని, ఏఐటియుసి నాయకులు ఎన్నికల హామీగా ఇచ్చిన 20 లక్షల ఇంటి రుణాన్ని అమలు చేయించలేకపోయారని ఆరోపించారు. వీటిపై కమిటీలు ఏర్పాటుకు చేయడానికి ఒప్పుకున్నారని చెబుతున్న నాయకులు ఎన్ని నెలల్లో పూర్తి చేస్తారో చెప్పలేకపోతున్నారని విమర్శించారు. కష్టపడి పని చేసే వారిని కాకుండా నిరంతరం ఉచిత మాస్టర్లు పడిపోయే వారిని గనులలోకి దించాలనే సిఎండి మాటలను అమలు చేయాలని, యాజమాన్యం ఈ విషయంలో ఎవరికీ మినాహాయింపు ఇవ్వకూడదన్నారు. అదేవిధంగా జూనియర్ అసిస్టెంట్ పరీక్ష తేదీని తెలియజేసి, వెంటనే పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షుడు రామగిరి రామస్వామి, వడ్లకొండ ఐలయ్య, ఆర్గనైజర్లు ఆదర్శ్, శ్రీకాంత్, శ్రీధర్, లింగాల రమేష్, సీనియర్ నాయకులు అలవాల సంజీవ్ లు పాల్గొన్నారు.

# పుట్టపాక గ్రామంలో 24 గంటల త్రీఫేస్ కరెంటు లైన్ కొరకు ఎమ్మెల్యేకు దరఖాస్తు



**టైమ్స్ ఆఫ్ వార్తా-సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత**

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని పుట్టపాక గ్రామంలో 24 గంటల త్రీఫేస్ కరెంటు లైన్ కొరకు మరియు కరంటు సబ్స్టేషన్ మంజూరు కొరకు మన ప్రియతమ నాయకులు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి దరఖాస్తు ఇచ్చారు. వారు వెంటనే స్పందించి పుట్టపాక గ్రామానికి 24 గంటల త్రీఫేస్ కరెంటు ను సుమారు 63 లక్షల రూపాయల బడ్జెట్ ను సాంక్షన్ చేశారు సబ్ స్టేషన్ కూడా మంజూరు చేయిస్తానని మాట ఇచ్చారు ఇట్టి 24 గంటల కరంటు వర్క్ కంప్లీట్ కావస్తున్నది. ఇట్టి వర్క్ ను సాంక్షన్ చేయించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ తరపున మరియు పుట్టపాక గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుచున్నాం గజం సత్యనారాయణ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ

# దళితుల పట్ల బిఆర్ఎస్ వైఖరిని ఖండిస్తున్నాం

## యువజన కాంగ్రెస్ చెన్నూరు నియోజకవర్గ అధ్యక్షుడు ఎండి నయీం

## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేటీఆర్, ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి లా దిష్టిబొమ్మ దగ్ధం



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

దళితుల పట్ల, దళిత నాయకుల పట్ల బిఆర్ఎస్ పార్టీ వ్యవహరిస్తున్న వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని యువజన కాంగ్రెస్ చెన్నూరు నియోజకవర్గ అధ్యక్షుడు ఎండి నయీం తెలిపారు. డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆదేశాల మేరకు ఆదివారం పట్టణంలోని పాత బస్టాండ్ జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించి, నిరసన వ్యక్తం చేసి, అనంతరం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేటీఆర్, బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం నయీం మాట్లాడుతూ, బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి మొన్న అసెంబ్లీలో దళిత నేత అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను ఏక వచనంతో మాట్లాడి, సభా మర్యాదను మంట కలిపారని ఆరోపించారు. గతంలో ఎమ్మెల్యే సంపత్ కుమార్ ను అసెంబ్లీ నుంచి బర్తరఫ్ చేశారని, లోక్ సభ స్పీకర్ గా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర బిల్లును పాస్ చేసిన మీరా కుమారి తెలంగాణకు వచ్చి, కేసిఆర్ అపాయింట్మెంట్ అడిగిన ఇవ్వలేదని, నేరెళ్లకు వెళితే అరెస్టు చేశారని గుర్తు చేశారు. రాష్ట్రానికి దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని మోసం చేశారని, ఇలా అనేక రకాలుగా బిఆర్ఎస్ పార్టీ దళితులను మోసం చేసిందని విమర్శించారు. వీరికి దళితులంటే చిన్న చూపు అని, శాసనసభలో బిఆర్ఎస్ నాయకులు ప్రవర్తించిన తీరుపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శనిగరపు సాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రేవెల్లి శ్రీకాంత్, నోముల రాజేందర్, నియోజకవర్గ కార్యదర్శి నవీన్, నాయకులు వడ్లూరి సునీల్ కుమార్, సుధాకర్, సాగర్, అభిలాష్, రాకేష్, రతన్, కైలాష్, బాబులు, అభి, సతీష్, శేఖర్, రమేష్, సాయి, ప్రశాంత్, చింటూ, సతీష్, సంతోష్ లు పాల్గొన్నారు.

# అక్రమంగా రవాణా చేస్తున్న పత్తి విత్తనాలు పట్టివేత



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

జిల్లాకు చెందిన కొందరు వ్యక్తులు ప్రభుత్వ అనుమతి లేని హెచ్టి పత్తి విత్తనాలను అక్రమంగా రవాణా చేస్తుండగా పట్టుకోవడం జరిగిందని మంచిర్యాల టౌన్ సిఐ ఎస్ ప్రమోద్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొందరు వ్యక్తులు ప్రభుత్వ అనుమతి లేని హెచ్టి పత్తి విత్తనాలు రవాణా చేస్తున్నారనే సమాచారం మేరకు మంచిర్యాల మండల వ్యవసాయ శాఖ అధికారి తాడూరి మహేందర్, పోలీస్ సిబ్బంది జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని రైల్వే స్టేషన్ ప్రాంతంలో అనుమానిత ఆటోను ఆపి, తనిఖీలు నిర్వహించగా, అందులో నాలుగు బ్యాగులలో 100 కిలోల ప్రభుత్వం నిషేధించిన జిటీ 3, హెచ్టి పత్తి విత్తనాలు కలవని తెలిపారు. ఈ పత్తి విత్తనాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లాకు చెందిన పెట్యాల జగదీశ్వర్ రావు అనే వ్యక్తి వద్ద కిలో 1700 చొప్పున 100 కిలోల గాను 1,70,000 రూపాయలకు కొనుగోలు చేసి, ఇక్కడి రైతులకు అధిక ధరలతో అమ్ముకోవచ్చుననే దురాశతో చిర్రకుంట గ్రామానికి చెందిన కడియాల ఉదయ్ కుమార్, అకెనపల్లి గ్రామానికి చెందిన సిద్ధం శేఖర్, చిర్రకుంటకు చెందిన మరిశెట్టి నరేందర్, తిర్యాణికి చెందిన కాటనేని సాయి, బెల్లంపల్లికి చెందిన నాగెల్లి మోహన్ గాంధీ, చిర్రకుంటకు చెందిన పొట్టాల మధుసూదన్ లను అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. ఈ ఆరుగురు జగదీశ్వర్ రావు వద్దకు వెళ్లి, పత్తి విత్తనాలు కొనుక్కొని, ఇక్కడ అధిక ధరలకు అమ్మవచ్చుననే ఉద్దేశ్యంతో తీసుకొని రాగా, వాటిని పట్టుకొని, పోలీస్ స్టేషన్ కు ఏఈఓ తాడూరి మహేందర్ తీసుకొని రాగా, కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

# పద్మశాలి సంఘం మార్కెట్ కమిటీ రద్దు

## ఐదుగురు సభ్యులతో అడహాక్ కమిటీ ఎన్నిక



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

పద్మశాలి సంఘం మార్కెట్ కమిటీ సభ్యులందరి ఆమోదం మేరకు సంఘం అధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్, అతని ప్యానల్ ను రద్దు చేయడం జరిగిందని మార్కెట్ ఏరియా పద్మశాలి సంఘం నాయకులు, పెద్దలు తెలిపారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో కుల సంఘం నాయకులు, పెద్దలు మాట్లాడుతూ, అధ్యక్ష పదవి ఎన్నికల కొరకు ఎన్నికల అడహాక్ కమిటీని ఐదుగురు సభ్యులతో నియమించడం జరిగిందన్నారు. అడహాక్ కమిటీ సభ్యులుగా ఓ రాజశేఖర్, పుట్ట సదానందం, పిట్టల సుధాకర్, లక్సెట్టి రమేష్, గోనె శ్రీనివాస్ లను ఎన్నుకున్నామన్నారు. నూతన అధ్యక్ష పదవికై ఎన్నికల నోటిఫికేషన్ సంబంధించి వివరాలు సంఘం గ్రూపుల్లో, పత్రిక ప్రకటనచే తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. అడహాక్ కమిటీ ఆధ్వర్యంలోనే భవిష్యత్తు ఎన్నికలు, సభ్యత్వాలు ఉంటాయని స్పష్టం చేశారు. మార్కెట్ ప్రాంతంలోని పద్మశాలి కుటుంబ సభ్యులు సంఘానికి సేవ చేయుటకు ముందుకు రావలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, పెద్దలు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

మండలంలోని పొన్నారం ప్రభుత్వ పాఠశాల్లో 1992-1993లో 7వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక కార్యక్రమం ఆదివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కలుసుకున్న స్నేహితులు ప్రతి ఒక్కరూ విద్యార్థి జీవితంలో గుర్తుండిపోయే తీపి జ్ఞాపకాలను మధురానుభూతులను గుర్తు చేసుకుంటూ, ఒకర్ని ఒకరూ ఆప్యాయంగా పలకరించుకున్నారు. అప్పట్లో వారికి విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులు పద్మారావు, ప్రభాకర్, చంద్రయ్య లను సాదరంగా ఆహ్వానించి, గత స్మృతులను నిమ్మర వేసుకుంటూ, వారిని ఘనంగా సన్మానించారు. ఎన్నో ఏళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకుని మధుర జ్ఞాపకాలను తలుచుకుంటూ సంతోషంగా గడిపారు. వారు చదువుకున్న రోజుల్లో కొన్ని మధుర జ్ఞాపకాలు గుర్తుచేసుకుంటూ, సందడి చేశారు. ఈసందర్భంగా చదువు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి విద్యార్థులు గందె రాంచందర్, ఎనగందుల రమేష్, పాడి రాయలింగు, వేల్పుల రమేష్, దారవేని రవి, సోదరి పున్నం, చీరల శ్రీనివాస్, వేల్పుల తిరుపతి, మంద వీరేశం, లలిత, అరుణ, ఉదయశ్రీ లు పాల్గొన్నారు.

# మత్స్య పరిశ్రమ అభివృద్ధికై బడ్జెట్లో 5వేల కోట్లు కేటాయించాలి

## టిఎంకేఎంకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేల్లెల బాలకృష్ణ



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

రాష్ట్ర ప్రభుత్వం మత్స్య పరిశ్రమ అభివృద్ధి, మత్స్యకారుల సంక్షేమం కోసం రాబోయే బడ్జెట్లో 5 వేల కోట్ల రూపాయల బడ్జెట్ ను కేటాయించాలని తెలంగాణ మత్స్యకారుల, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేల్లెల బాలకృష్ణ డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని చార్వాక హాల్లో సంఘం నాయకుడు బోడెంకి మహేష్ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించగా,ఈ కార్యక్రమానికి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ,మత్స్యకారుల అభివృద్ధి కోసం గత ప్రభుత్వ పాలనలో గాని,ఈ ప్రభుత్వ పాలనలో గాని చేసింది ఏమీ లేదని,మత్స్యకారుల అభివృద్ధి జరగలేదని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో మిషన్ కాకతీయ,ఉచిత చేప పిల్లల పంపిణీలో కోట్ల రూపాయల అవినీతి జరిగిందని విమర్శించారు. మత్స్యకారులకు రావాల్సిన ప్రభుత్వ నిధులతో అమరలైన మిషన్ కాకతీయ, చేప పిల్లల పంపిణీ వల్ల కాంట్రాక్టర్లు అభివృద్ధి చెందారే తప్ప మత్స్యకారులు అభివృద్ధి కాలేదన్నారు. ఈ ప్రభుత్వ పాలనలో ఉచిత చేప పిల్లల సైతం ఇవ్వలేదని, ఉచిత చేప పిల్లలకు బదులు సొసైటీ ఖాతాలో డబ్బులు వేస్తే నాణ్యమైన చేప పిల్లలు కొనుక్కొని మత్స్య కారుల అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. రాబోయే బడ్జెట్లో 5000 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించి, మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేయాలని,50 సంవత్సరాల వయస్సు పైబడిన మత్స్యకారులకు నెలకు 5 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం సంఘం జిల్లా కార్యదర్శి బోడంకి చందు మాట్లాడుతూ, మత్స్య మహిళల సొసైటీలకు 10 లక్షల రూపాయలు వడ్డీ లేని రుణం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న ఇన్సూరెన్స్, ఎక్స్ గ్రేషియా చెల్లించాలన్నారు. జిల్లా,మండల కేంద్రాలలో మత్స్య మార్కెట్లు నిర్మించాలని, మత్స్య కారులకు విద్య, వైద్య రంగాల్లో అభివృద్ధి వైపు నడిపించాలని తెలిపారు. ఈ సంఘం నాయకులు బోడంకి మహేష్, మండే ప్రమీల, తుమ్మ రేణుక,రమా దేవి, పద్మ, పానెం రాజన్న,గగ్గూరు రాజేష్,శ్రీనివాస్, మహేష్, గుమ్ముల శ్రీనివాస్, ఆశన్న,రాజు లు పాల్గొన్నారు.

# ఆదర్శ విద్యానికేతన్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

పట్టణంలోని ఆదర్శ విద్యానికేతన్ 2002-2003లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక కార్యక్రమం ఆదివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కలుసుకున్న స్నేహితులు ప్రతి ఒక్కరూ విద్యార్థి జీవితంలో గుర్తుండిపోయే తీపి జ్ఞాపకాలను మధురాను భూతులను గుర్తు చేసుకుంటూ,ఒకర్ని ఒకరూ ఆప్యాయంగా పలకరించుకున్నారు. అప్పట్లో వారికి విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులు భీంరెడ్డి సమ్మిరెడ్డి, ఎడ్ల శంకర్, జంగిలి సాంబమూర్తి, హైదర్, వెంకటేశ్వర్లు లను సాదరంగా ఆహ్వానించి, గత స్మృతులను నిమ్మర వేసుకుంటూ, వారిని ఘనంగా సన్మానించారు. ఎన్నో ఏళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకుని మధుర జ్ఞాపకాలను తలుచుకుంటూ సంతోషంగా గడిపారు. వారు చదువుకున్న రోజుల్లో కొన్ని మధుర జ్ఞాపకాలు గుర్తుచేసుకుంటూ, సందడి చేశారు. ఈసందర్భంగా చదువు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం సంతోషకరమని, ఉన్నత స్థాయిలో ఉన్నందుకు గర్వంగా ఉందన్నారు. నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి విద్యార్థులు తోకల నరేష్, వెంకటేష్, రాకం సంతోష్, మంద సురేష్, రవీందర్, రమేష్, సంపత్, విజయ్, సునీత, కవిత, లత, రంజిత్ లు పాల్గొన్నారు.

# తాసిల్దార్ కి వినతి పత్రం సమర్పించిన పంచాయతీ వర్కర్లు.





**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**

మండల పంచాయతీ వర్కర్లు తమ సమస్యల పరిష్కారం కోసం తాసిల్దార్ కూరపాటి అనంతరాజుకి వినతి పత్రం అందజేశారు. తమకు మూడు నెలలుగా వేతనం రావటం లేదని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల పంచాయతీ వర్కర్లు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
17-03-2025


# అజాతశత్రువుగా బతికిన గొప్ప రాజకీయ నాయకుడు వాజుపేయ్

- వరంగల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు గంట రవికుమార్
- అటల్ జీ యాది లో ఆత్మీయ సమ్మేళనం



వరంగల్,16మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:

భారతరత్న, భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి శత జయంతి ఉత్సవాలలో భాగంగా ఆదివారం వరంగల్ హంటర్ రోడ్డులోని ఢీ కన్వెన్షన్ వరంగల్ లో నిర్వహించిన అటల్ జీ యాదిలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి మాజీ పార్లమెంటు సభ్యులు, ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్ సభాధ్యక్షతన ముఖ్యఅతిథిగా మాజీ గవర్నర్ సి. హెచ్ విద్యాసాగర్ రావు పాల్గొన్నారు. వారికి బీజేపీ వరంగల్, హన్మకొండ జిల్లాల అధ్యక్షులు గంట రవికుమార్, కొలను సతీష్ రెడ్డిలు స్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడు తూ జర్నలిస్ట్ గా వాజపేయ్ ప్రస్థానం ప్రారంభమైందని, శ్యాంప్రసాద్ ముఖర్జీతో ఉన్న అనుబంధం ప్రకర దేశభక్తునిగా మార్చిందని, దీన్ దయాల్ ఉపాధ్యాయ బోధనలు విని, భరతమాత రోదనలు చూసి, భారతీయుల ఆవేదన చూసి ఆజన్మాంతం బ్రహ్మచారిగా ఉండాలని నిర్ణయించుకున్నాడని తెలిపారు. భారత రాజకీయాలలో భావజాలాలకు అతీతంగా అందరి గౌరవాన్ని పొందిన ఏకైక రాజకీయ నాయకుడు వాజ్ పేయి అని, బతికినన్ని రోజులు అజాతశత్రువుగా బతికిన గొప్ప రాజకీయ నాయకుడని అన్నారు. ఒక్క ఓటుతో ప్రభుత్వం పడిపోతుందని తెలిసిన ఢిల్లీ పీఠాన్ని వదులుకున్నాడు కానీ విలువలు వదులుకోని మహోన్నత వ్యక్తి వాజే పెయ్ అని గుర్తు చేశారు. స్వర్ణభుజీ రహదారుల నిర్మాణంతో నవభారత నిర్మాణానికి పునాదులు వేసాడని, పనికి ఆహారపథకం తెచ్చి కొన్ని కోట్ల మంది ప్రజల ఆకలి తీర్చి ఒడని, ప్రధాని సడక్ యోజనతో మారుముల పల్లెలకు కూడా బీటీ రోడ్లు వేసిండని, పొక్రాన్ లో అనుపరీక్ష చేసి శత్రు దేశాల వెన్నులో వణుకు పుట్టించిండని, ఎన్ని దేశాలు ఒత్తిడి చేసిన, ఆర్థిక పరమైన ఆంక్షలు విధించిన వెనక్కి తగ్గని మొండి ధైర్యం వాజేపెయ్ సొంతమని, వాజపేయ్ కవితా పటిమ ఈ దేశంలో ఏ రాజకీయ నాయకునికి రాలేదని కొనియాడారు. ఆయన యొక్క బావోద్వేగ ఉపన్యాసాలకు మంత్రాముగ్దులవని ప్రపంచ వేదిక లేదని, భరతమాత కన్న అసలు సిసలైన నిజమైన భారతరత్న వాజపేయ్ అని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు, మాజీ మేయర్ టి.రాజేశ్వరరావు, మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్, మాజీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు నాగపురి రాజమౌళి గౌడ్, మంద ఐలయ్య, కన్నబోయిన రాజయ్య యాదవ్, దేవేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు నిశిధర్ రెడ్డి, బలరాం, సోడా రమేష్, ప్రోగ్రాం కన్వీనర్లు, అటల్ జీ తో అనుబంధం ఉన్నవారు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

## బాన్సువాడ మండల విద్యాధికారి నాగేశ్వరరావు

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ



విద్యుత్ తో పాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలని బాన్సువాడ మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు విద్యార్థులకు పిలుపునిచ్చారు. బాన్సువాడ నియోజకవర్గం లో మండల కేంద్రమైన బీర్కూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం నాడు జరిగిన వార్షిక వేడుకల ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు ఉద్దేశించి ఆయన ప్రసంగించారు.హాప్రస్తుతం జాతీయ అంతర్జాతీయ స్థాయిలో బంగారు పతకాలు సాధిస్తున్న క్రీడాకారులు మారుమూల గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన వారిని ఆయన విద్యార్థులకు గుర్తు చేశారు. ఒక విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలంటే ముందుగా లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా అడుగులు వేస్తే అనుకున్నది సాధిస్తారని ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు విద్యార్థులకు సూచించారు. 21 నుంచి జరగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని ఆయన సూచించారు. 100% ఫలితాలు వచ్చే విధంగా విద్యార్థులు కృషి చేయాలంటూ ఆయన సూచించారు. మాజీ మండల అధ్యక్షులు రఘు మాట్లాడుతూ ఈ నెల నుంచి 10వ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్నాయి, విద్యార్థులు ఇప్పటినుంచే ఏకాగ్రతతో చదివి మంచి ఫలితాలు తీసుకురావాలంటూ విద్యార్థులకు సూచించారు. కష్టంతో కాదు ఇష్టంతో చదవాలని సూచించారు. బీర్కూర్ ఉన్నత పాఠశాల 1947లో ఏర్పాటయిందని ఈ పాఠశాలలో చదివిన ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులు ప్రస్తుతం ఉన్నత స్థాయిలో ఉన్నారని మాజీ ఎంపీపీ రఘు విద్యార్థులకు గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని మధ్యాహ్నం భోజనం, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, దుస్తులు అందిస్తుందని ఎర్కొన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తదితరులున్నారు.

# మండలంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే

- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ





టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చంద్రుగొండ మండలంలో విస్తృతంగా పర్యటించి రూ కోటి 68 లక్షల పనులకు శంకుస్థాపనలు చేశారు. ఆదివారం చంద్రుగొండలో విస్తృతంగా పర్యటించిన ఆయన ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలకు, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండల వ్యాప్తంగా 36 పనుల కు గాను ఒక కోటి 68 లక్షల రూపాయల నిధులు ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరు అవ్వడం జరిగిందన్నారు. చంద్రుగొండలో 17 పనులకు గాను రూ 82 లక్షలు, గానుగుపాడు లో 2 పనులకు గాను రూ ఐదు లక్షల 50 వేలు, మద్దుకూరులో 7 పనులకు గాను రూ 30 లక్షల 50 వేలు, పోకలగూడెం లో సీసీ రోడ్డుకి రూ ఐదు లక్షలు, రావికంపాడు లో 3 పనులకు గాను రూ 15 లక్షలు, రేపల్లెవాడలో 2 పనులకు గాను రూ 10 లక్షలు, తిప్పనపల్లిలో 4 పను లకు గాను 20 లక్షల రూపాయలు, నిధులు మంజూరు అవ్వడం జరిగిందన్నారు. ఈ పనులను త్వరితగతిన వేగంతో పనులు చేపట్టి పూర్తి చేస్తామన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని మాట మార్చడం మడమ తిప్పడం తనకు అలవాటు లేదన్నారు. ఈ కార్యక్రమంలో.. జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ జెడ్పిటిసి అంకిరెడ్డి కృష్ణారెడ్డి మాలోత్ బోజ్యా నాయక్, మండల అధ్యక్షుడు దారం గోవిందరెడ్డి, తుమ్మలపల్లి సురేష్, బిక్షమయ్య, దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్, చాపలమడుగు లక్ష్మణ్, చాపలమడుగు ప్రసాద్, సారేపల్లి శేఖర్, యువజన అధ్యక్షుడు చిన్నంశెట్టి మహేష్, గుగులోతు బాబు, బి కోటేశ్వరరావు, అన్వర్, ఇమ్రాన్, వసీం, షబ్బీర్, రామారావు, బుంగ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# మాదారమ్మకు పలువురు నివాళులు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



మండల పరిధిలోని నాగులవంచ రైల్వే కాలనీకి చెందిన పి. ఈ. టి షేక్ నాగుల్ మేరా మాతృమూర్తి షేక్ మాదారమ్మకుపలువురు నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య ,గ్రామ పెద్దలు నన్న క అప్పారావు ,ఆలస్యం బసవయ్య, బైరబోయిన హనుమంతరావు, మేడ నాగేశ్వరరావు, ఊద్దండు సాహెబ్ , వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, రాజకీయ పార్టీల నాయకులు , ప్రజా ప్రతినిధులు సంతాపం తెలిపినారు.

# చిన్నారులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలం బస్వాపురం గ్రామానికి చెందిన కుక్కల వెంకటేశ్వర్లు రమాదేవి దంపతుల మనమళ్ళు యేగి, జగదీష్ ల పంచ కట్టు వేడుకలో పాల్గొన్ని చిన్నారులను ఆశీర్వదించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నెబోయిన గోపి.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కుక్కల వెంకటేశ్వర్లు,నాగరాజు పాండు రంగరావు, డొంతగని రాంబాబు తదిరులు పాల్గొన్నారు.

# లభ్యమైన బాలుడి మృతదేహం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ మండలం జక్కలదని తండా నిజాంసాగర్ కాలువ లో పడిపోయిన బాలుడి మృతదేహం లభ్యం అయింది. హనుమాజీపేట్ సంగ్రామ్ నాయక్ తండా కు చెందిన బోడ సిద్ధార్థ శనివారం సాయంత్రం కాలువలో పడి గల్లంతయ్యాడు. బాలుడి చెవులు, ముక్కు ,పెదవులు, ఇతర శరీర భాగాలను చేపలు కొరక డంతో మృతదేహం చూడడానికి భయంకరంగా ఉంది. దీంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా వి లపిస్తున్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు హరీష్ షిండే



టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం

పిట్లం మండలంలోని కంబాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త కుర్మ కేశు గొండ కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు హరీష్ షిండే ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ సాయి గొండా సీనియర్ యువ నాయకులు పాండు పాటిల్ మరియు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోడుమూరు పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం..

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



గురువులు నేర్పిన విద్య బోధనలు వృధా చేసుకోకుండా ప్రతి విద్యార్థి తమ శక్తి సామర్థ్యాలు మేరకు జీవితంలో స్థిరపడే ఎత్తుకు ఎదిగినందుకు చాలా సంతోషంగా ఉందని ఆనాటి విద్య నేర్పిన గురువులు జానీ మియా మాధవరావులు తెలిపారు. ఆదివారం కోడుమూరు పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య నేర్పిన మమ్మల్ని మరవకుండా మేము ఎక్కడున్నా మమ్మల్ని అడ్రస్ పట్టుకొని వచ్చి మమ్మల్ని సత్కరించినందుకు గురువు రుణం తీర్చుకున్నంత బహుమతి ఇచ్చినట్లుగా మేము భావిస్తున్నామన్నారు. నేను విద్యను నేర్పేటప్పుడు నాకంటే గొప్ప స్థానంలో నా శిష్యులు ఉండాలని కోరుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుతం పాఠశాల ఉపాధ్యాయులు జగదీష్ పూర్వ అటెండర్ కాజా మియా ప్రస్తుత అటెండర్ కృష్ణ విద్యార్థుల మొత్తం 54 మంది విద్యార్థులు పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఒక పండగ వాతావరణంలా సాధకబాదా లను చర్చించుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంతోషం వ్యక్తపరచుకున్నారు. ఈ కార్యక్రమం లో రాచ బంటి రమేష్ ఉపేందర్ అచ్చారావు శ్రీను తిరపయ్య శ్రీదేవి సురాంబా నిర్మల భవాని ఉషారాణి పూర్వ విద్యార్థులందరూ పాల్గొన్నారు.

# సీఎం వ్యాఖ్యలను ఖండించిన బోర్ల గ్రామ బారాస నాయకులు




టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

తెలంగాణ మాజీ సీఎం, తెలంగాణ జాతిపిత కెసిఆర్ ని విమర్శిస్తూ, ఒక తాగుబోతు తెలంగాణ జాతిపిత ఎలా అవుతాడు? అన్న సీఎం రేవంత్ రెడ్డి మాటలను బొర్లం బిఆర్ఎస్ నాయకులు ఆదివారం తీవ్రంగా విమర్శించారు. అమలు గాని హామీలను ఇచ్చి, అబద్ధపు మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ఇలాంటి మాటలు మాట్లాడడం సిగ్గుచేటని బొర్లం బిఆర్ఎస్ నాయకులు విమర్శలు గుప్పించారు.

# ప్రభుత్వ ఉద్యోగ పదవి విరమణ వేడుకలో లాభానా అధ్యక్షుడు తాన్ సింగ్ నాయక్

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి మండలం లోని వెంకటాపూర్ తాండ లో జరిగిన తాజా మాజీ ఎం. పి. పి కేతావత్ రాధాబలరాం నాయక్ అన్న కేతావత్ తారచంద్ నాయక్ ప్రభుత్వ ఉద్యోగ పదవి విరమణ వేడుకలో లాభానా రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ఏ. ఎం. సి చైర్మన్ తాన్ సింగ్ పాల్గొన్ని వారికి పుష్ప గుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ ఉపసర్పంచ్ బస్సి నర్సింగ్, సొసైటీ డైరెక్టర్ రాథోడ్ నెహ్రూ, మాజీ డైరెక్టర్ అమర్ సింగ్ నాయక్, మాజీ ఉప సర్పంచ్ జగదీష్ నాయక్, రాతిరామ్ నాయక్,మాజీ సర్పంచ్ జవర్ సింగ్, బాణపూర్ మాజీ సర్పంచ్ పీర్ సింగ్, మంజ జవర్, శ్రవణ్, వసరం,ఈ వేడుకలో పలువురు స్థానిక నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# బాన్సువాడలో జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన చేపట్టారు. శాసనసభలో స్పీకర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు మాట్లాడుతూ దళిత స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగదీశ్వర్ రెడ్డి సభ్యత్వాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కుటుంబ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

# నేటి నుండి మూడు రోజులు జాతర

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి మండలం లోని వెంకటాపూర్ తాండ లో ఉన్న శ్రీ జగదాంబ మాత -శ్రీ సేవాలాల్ మహారాజ్ మందిరం లో 21వ వార్శికోత్సవ సందర్భంగా నేటి నుండి మూడు రోజులు వరకు జాతర ఉంటుందని ఆలయ కమిటీ చైర్మన్ (ఇండియా బంజారా శక్తిపీట్ ప్రధాన కార్యదర్శి పౌరదేవి -అల్ ఇండియా బంజారా సేవా సంఘము జిల్లా అధ్యక్షులు కామారెడ్డి ) బధ్య నాయక్ రాథోడ్ పేర్కొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవ లాల్ మహారాజ్, జగదాంబ ఆలయం ను నిర్మించి 21 సంవత్సరాల సందర్భంగా జిల్లా లోని బంజారులు,భక్తులు మహిళా లు అధిక సంఖ్యలో హాజరై పౌరదేవి పిఠాధిపతి బాబు సింగ్ ఆశీర్వాదం పొందాలన్నారు ప్రతి రోజు అన్నదానం, పూజ -భజన కార్యక్రమలు ఉంటుందని, తెలిపారు.

# అయ్యప్ప ఆలయంలో భగవద్గీత పారాయణం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ అయ్యప్పస్వామి ఆలయంలో ప్రతి ఆదివారం పురస్కరించుకొని కంకణాల పవిత్ర అరవింద్ అమ్మ స్వామి, సంగీత అమ్మ స్వామి ఆధ్వర్యంలో 40 మంది పిల్లలకు భగవద్గీత పారాయణము, తాత్పర్యము నేర్పించడం జరుగుతున్నది. అందులో భాగంగా ఈరోజు 11 గంటల నుండి 12 గంటల వరకు ఒక్క గంట పిల్లలకు భగవద్గీత నేర్పిస్తున్న సందర్భంగా వారికి ఆలయ కమిటీ తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజే సు కుంటున్నాం అని తెలిపారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
17-03-2025


# బిఆర్ఎస్ పార్టీకి దళితులు అంటే చిన్న చూపే

### యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్

**పర్వతగిరి,16మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:**

తెలంగాణ రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిగా దళితుడినే చేస్తానని చెప్పిన కేసీఆర్, దళితుడిని ముఖ్యమంత్రి చేయకుండా వారినే మొదటగా మోసం చేశారని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్ అన్నారు. ఆనాటి స్టేషన్ ఘన్‌పూర్ శాసనసభ్యులు తాటికొండ రాజయ్యను డిప్యూటీ సీఎంగా చేసి, కొద్ది రోజులలోనే ఆయన మీద ఏదో ఆరోపణలు వచ్చాయని తొలగించారు. ఇంతవరకు ఆ ఆరోపణల గురించి దళితులకు సమాధానమే చెప్పలేదు. ప్రభుత్వానికి నాయకుడు ముఖ్యమంత్రి అయితే, సభకు అధిపతి స్పీకర్ అవుతారు. అటువంటి స్పీకర్ ని ఏక వచనంతో సంబోధించిన మాజీమంత్రి జగదీష్ రెడ్డిని సభ నుండి సస్పెండ్ చేస్తే బిఆర్ఎస్ గగ్గోలు పెడుతుంది, ఆందోళనలు, నిరసనలు చేస్తుంది. ఇది విడ్డూరంగా ఉందన్నారు. స్పీకర్ పట్ల అమర్యాదగా, అగౌరవంగా మాట్లాడిన జగదీశ్ రెడ్డిని మందలించాల్సింది పోయి కేటీఆర్ ఆయనకు వత్తాసు పలుకుతున్నారు. దళిత స్పీకర్ అయిన గడ్డం ప్రసాద్ ని అవమానించి, తిరిగి అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా చేయడం విడ్డూరంగా ఉందన్నారు. జగదీష్ రెడ్డి సస్పెన్షన్ ఎత్తివేయాలంటూ కేటీఆర్ అమరణ నిరాహార దీక్షకు పూనుకుంటాను అనడం హాస్యాస్పదంగా ఉంది. దళితులను, గిరిజనులను, మహిళలను, బీసీలను చిన్నచూపు చూడడం, అవమానించడం బిఆర్ఎస్ నాయకులకు వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. ప్రజలు తిరస్కరించి ఫామ్ హౌస్లో కూర్చోబెట్టినా కేటీఆర్, కేసిఆర్ కు ఇంకా అహంకారం తగ్గలేదు. సభలో ఏవిధంగా ఉండాలి, సభా వేదికపై ఏ విధంగా ప్రవర్తించాలో తెలిసి కూడా ఇలా చేస్తున్నారంటే ఇదంతా ఉద్దేశ్యపూర్వకంగానే చేస్తున్నారు. ఇదే బిఆర్ఎస్ గతంలో శాసనమండలి చైర్మన్ మీద కాగితాలు పడేసారని ఇద్దరు సభ్యులను తొలగించి, బర్తరఫ్ చేశారు. ఇవన్నీ ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. ఇటువంటి నిరసనలు చేయడం మంచిది కాదని హితవు పలికారు.



## వన్నాల కుటుంబాన్ని పరామర్శించిన మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు

**వరంగల్,16మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:**



మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు కుటుంబాన్ని మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు పరామర్శించారు. మాజీ ప్రధాని అటల్ బిహారి వాజపేయి జీ శత జయంతి ఉత్సవాలలో భాగంగా వరంగల్ నగరానికి విచ్చేసిన మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు సమావేశం అనంతరం మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు సతీమణి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ తల్లి, వన్నాల విజయలక్ష్మి ఇటీవల పరమపదించిన సందర్భంగా ఆదివారం హన్మకొండ అడ్వకేట్స్ కాలనీలోని వారి స్వగృహంలో విజయలక్ష్మి చిత్రపటానికి మాజీ మహారాష్ట్ర గవర్నర్, విద్యాసాగర్ రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ డాక్టర్ రాజేశ్వర్ రావు, మాజీ ఎంపీ సీతారాం నాయక్, హన్మకొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు కొలన్ సంతోష్ రెడ్డి, కార్పొరేటర్ రావుల కిషన్, మాజీ జడ్పీ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, నాగపూరి రాజమౌళి, రాజయ్య, గుగులోత్ స్వరూప, సీనియర్ బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మోతి నగర్ లో చలివేంద్రంను ప్రారంభించిన వడ్డేపల్లి రాజేశ్వర్ రావు..

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**



మోతి నగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ మాజీ అధ్యక్షుడు ఎన్ అంజిరెడ్డి, మోతి నగర్ సీనియర్స్ సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు, సంయుక్తంగా వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను సొసైటీ సభ్యుల ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, పాల్గొని చలివేంద్రాన్ని వారి చేతుల మీదుగా ప్రారంభించారు, ఎండాకాలం మొదలై ఎండలు తీవ్రంగా ఉండడంతో ప్రజల యొక్క దహదిని తీర్చడం కోసం మోతినగర్ చౌరస్తాలో చలివేంద్రన్ని అంజి రెడ్డి, కాలనీవాసులతో కలిసి ఏర్పాటు చేయడం చాలా మంచి నిర్ణయం అని , చలివేంద్రాన్ని ప్రారంభించడానికి విచ్చేసిన రాజేశ్వరరావు ని మోతి నగర్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ సభ్యులు ఘనంగా స్వాగతించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు..

## ఫతేనగర్ డివిజన్ యువత కాంగ్రెస్‌లో చేరిక

### పార్టీ లోకి ఆహ్వానించిన ఇంచార్జి బండి రమేష్..

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**



కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ లోని నాయకులు వీ.రాజశేఖర్ టిఆర్ఎస్ నాయకుడు, పి రాజశేఖర్, కె విశ్వనాథ్ ,ఏ శ్రీకాంత్ ,జి శంకర్, జి నారాయణ, వి శ్రీకాంత్, వి నిషికాంత్, వి అరవింద్ ,బి నరేంద్ర శైలేంద్ర సింగ్ తదితరులు కూకట్ పల్లి కాంగ్రెస్ ఇంచార్జి బండి రమేష్ సమక్షంలో బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం రోజున కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు,ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ తరుపున స్వాగతం పలుకుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, మార్కెట్ చైర్మన్ పుష్పా రెడ్డి , డివిజన్ నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు.

## అవని స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 5 కే రన్ ను ప్రారంభించిన మంత్రి జూపల్లి..

### కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా అభివృద్ధికి పెద్దపీట : ఇంచార్జి బండి రమేష్

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**



నిత్య వ్యాయామంతోనే ఆరోగ్యం సాధ్యమని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని కూకట్‌పల్లి ఆల్విన్ కాలనీ తులసి వనం వద్ద అవని స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఐదు కిలోమీటర్ల పరుగు కార్యక్రమాన్ని టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా అభివృద్ధికి పెద్దపీట వేస్తుందన్నారు.వారి ఆర్థిక అభివృద్ధిలో మన ప్రియతమ నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుంటుంది అన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు హామీల్లో నాలుగు హామీలు మహిళలను ఉద్దేశించినవే అన్నారు. ప్రతిరోజు వ్యాయామం చేయడం ద్వారా మంచి ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చన్నారు .కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ , కార్పొరేటర్ పూజిత గౌడ్ , నాయకులకు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు,శివ చౌదరి, రమణ, సలీం, ఆసిఫ్, తదితరులు పాల్గొన్నారు.

## దూడల మల్లికార్జున స్వామి ఆలయ శిలా మూర్తుల గజస్తంభ మహాప్రతిష్ట

### శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు

**పర్వతగిరి,16మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:**



దూడల మల్లికార్జున స్వామి ఆలయ శిలా మూర్తుల గజస్తంభ మహా ప్రతిష్ట శంకుస్థాపన కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఆదివారం పర్వతగిరి మండలంలోని గోపనపల్లి గ్రామం శ్రీ దూడల మల్లికార్జున స్వామి వారి ఆలయ శిలా మూర్తుల ధ్వజస్తంభ మహా ప్రతిష్ట శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొని, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆలయ ప్రధానార్చకులు ఎమ్మెల్యే నాగరాజు కు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఎమ్మెల్యే నాగరాజు కు ఆశీర్వచనలు అందించారు. అదేవిధంగా ఆలయ చైర్మన్, గ్రామ పెద్దలు, నాయకులు ఎమ్మెల్యే నాగరాజు కు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగట్టు గుట్ట వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**హసన్ పర్తి,16మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:**





ఎర్రగట్టు గుట్ట వెంకటేశ్వర స్వామిని ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు దర్శించుకున్నారు. ఆదివారం ఎర్రగట్టు గుట్ట వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు ముఖ్య అతిధిగా పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆలయ ప్రధాన అర్చకులు ఎమ్మెల్యే నాగరాజుకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, కిసాన్ కాంగ్రెస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు పింగిలి వెంకట్రామ్ నరసింహా రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ అరెల్లి లింగస్వామి, డైరెక్టర్లు, నాయకులు వీసం సురేందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పైలాన్ వద్ద జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు..



**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**

తెలంగాణ రాష్ట్రంలో ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర రెండు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా పైలాన్ వద్ద జరిగిన కార్యక్రమంలో పాల్గున్న చింతకాని మండల కాంగ్రెస్ అద్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు.

## విద్యార్థులకు సౌండ్ సిస్టం బహుకరించిన ఉపాధ్యాయులు




**రాయపర్తి,16మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:**

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా రూ.40 వేల రూపాయల విలువ కలిగిన సౌండ్ సిస్టం ను ప్రభుత్వ ఉపాధ్యాయులు అందజేశారు. రాయపర్తి మండలంలోని పెరికేడు ప్రభుత్వ పాఠశాలలో సరైన సౌండ్ సిస్టం లేక గత కొన్నాళ్లుగా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ సమయాల్లో సౌండ్ సిస్టం కిరాయిలకు తెచ్చి వాడుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. గత కొన్నాళ్లుగా విద్యార్థుల ఇబ్బందులు గమనించిన ఇక్కడి ఉపాధ్యాయులు తమ జీతాల నుండి తలా కొంత డబ్బులను పోగుచేశారు. రూ.40 వేల రూపాయలు వెచ్చించి ఒక ఆంప్లిఫైర్, రెండు సౌండ్ బాక్సులు, రెండు వైర్లెస్ మైకులను కొనుగోలు చేసి విద్యార్థులకు బహుకరించారు. తమ ఇబ్బందులను గమనించి సౌండ్ సిస్టం బహుమతిగా ఇవ్వడం పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీ.ప్రమోద్ కుమార్, ఉపాధ్యాయులు ఎం.వెంకటేశ్వర్లు, డీ.రమేష్, ఎన్.నరేందర్, పీ.సమ్మయ్య, ఎం.జగన్ మోహన్, బీ.మధన కాళేశ్వర్ రావు, సీహెచ్.సందీప్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే నాగరాజు

**స్టేషన్ ఘనపూర్,16మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:**



సీఎం రేవంత్ రెడ్డికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు ఘన స్వాగతం పలికారు. ఆదివారం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు విచ్చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి సత్కరించి ఘన స్వాగతం పలికారు.

టైమ్స్ ఆఫ్ వార్త
since 2007
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
17-03-2025
7

# రూటు మారనున్న ట్రిబుల్ ఆర్‌జాతీయ రహదారులు?

- మరనున్న దక్షిణ భాగం ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్?
- అమనగల్ నుండి కడ్తాల్.. చేవెళ్ల నుండి మన్నెగూడ?
- ఉత్తరభాగం డిపిఆర్‌లో ట్రాఫిక్ పై సమగ్ర వివరాలు పొందు పరచలేదన్న కేంద్రం?
- ఉత్తర భాగం ట్రిబుల్ ఆర్ సమగ్ర రీ సర్వే అనంతరమే డిపిఆర్‌పై నిర్ణయం?
- ఉత్తరభాగం రైతులలో రేకెత్తుతున్న ఆశలు
- 28కిలోమీటర్ల నుండి 40 కిలోమీటర్‌ల మేర పెంచుతామన్న బిజెపి నేతల వాగ్దానాన్ని నిలబెట్టుకుంటారా?




టైమ్స్ ఆఫ్ వార్త : ప్రత్యేక ప్రతినిధి ఖాజా భాయి

తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్మించ తలపెట్టిన ట్రిబుల్ ఆర్ జాతీయ రహదారుల నిర్మాణాలకు తాత్కాలికంగా బ్రేక్‌పడినట్లు పరిశీలకులు భావిస్తున్నారు. ఉత్తర, దక్షిణ భాగాన ట్రైబల్ ఆర్ రోడ్లను 2017లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్మించ తలపెట్టిన విషయం తెలిసిందే. దక్షిణ భాగాన్ని అటుంచి, ముందస్తుగా ఉత్తరభాగాన రోడ్డు నిర్మాణం కోసం గతంలో కేంద్ర ప్రభుత్వం రెండుసార్లు లైన్మెన్ 3డి ప్రకటించి మార్పులు చేర్పులు చేసింది. తదనంతరం మూడోసారి ఈ ప్రాంతం రైతుల మనోభావాలకు వ్యతిరేకంగా త్రీ డీనీ కేంద్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికీ అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం నిధుల లేమితో 2023 ఎన్నికల దృష్ట్యా అప్పట్లో ఉత్తర భాగం రోడ్డు నిర్మాణాన్ని పక్కన పెట్టిన విషయం తెలిసిందే..అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడం,ప్రభుత్వం ఏర్పాటు చేసిన అనంతరం దక్షిణ భాగం ట్రిబుల్ ఆర్ జోలికి పోకుండా ఉత్తర భాగాన ట్రిబల్ ఆర్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టేందుకు వేగం పెంచింది. ఈ నేపథ్యంలో ఈ ప్రాంత రైతాంగం ఉద్యమాలను చేపట్టింది. జిల్లా కలెక్టరేట్ కార్యాలయాలను దిగ్బంధనం చేస్తూ అన్నదాతలు తమ ఆక్రోశాన్ని నిరసన కార్యక్రమాల ద్వారా తెలిపారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అగ్ర నేతలు, కేంద్ర ప్రభుత్వంలో సహాయ మంత్రులుగా పనిచేస్తున్న కిషన్ రెడ్డి, బండి సంజయ్, పార్లమెంట్ సభ్యులు ఎమ్మెల్యేల బృందం, గత జనవరి నెలలో నేషనల్ హైవే అథారిటీ, కేంద్ర మంత్రి నితిన్ జయరాం గడ్కారీతో ప్రత్యేక సమావేశమై తెలంగాణ ప్రాంతా ఉత్తర భాగాన నిర్మించ తలపెట్టిన ట్రైబల్ ఆర్‌ను 28 కిలోమీటర్ల నుండి 40 కిలోమీటర్ల మేర పెంచుతూ అలైన్మెంట్ మార్చాలని సమగ్ర వినతి పత్రంద్వారా కోరిన విషయం తెలిసింది. అంతేగాక తెలంగాణ విభాగం బిజెపి అగ్రనేతలందరూ కేంద్ర మంత్రికి ఇచ్చిన వినతి పత్రంలో భూసేకరణ చట్టం ప్రకారం మూడు పంటలు పండే వ్యవసాయ భూములతో పాటు, హెచ్ఎండిఏ పరిధిలో ఉన్న కమర్షియల్ ప్లాట్లను తీసుకోకూడదని, మున్సిపాలిటీల పరిధులలో ఉన్న భూములను తీసుకోకూడదని 2013 భూసేకరణ చట్టం తెలుపుతుందన్న విషయాలతో పాటు ఈ ప్రాంత అన్నదాతలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్మించ తలపెట్టిన విద్యుత్ ప్రాజెక్టులు, సాగునీటి ప్రాజెక్టులు, ఆలయాల నిర్మాణాలకు, పునర్ నిర్మాణాలకు తమ భూములు ఇచ్చి సర్వం కోల్పోయారని కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు అప్పట్లో బిజెపీ అగ్రనేతలందరూ వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ నేతల చారిత్రాత్మక విన్నపంమేరకు సాధ్య సాధ్యాలను పరిశీలించి అలైన్మెంట్ మార్పుపై కృషి చేస్తానని గడ్కారీ హామీ ఇచ్చినట్లు అప్పట్లో బీజేపీ నేతలు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఉత్తరభాగాన నిర్మించ తలపెట్టిన డిపిఆర్‌లో వివిధ రకాల వాహనాల రాకపోకలపై సమగ్ర వివరాలు లేవన్నట్లు కేంద్రం గుర్తించి రీ సర్వే అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని రాష్ట్రప్రభుత్వానికి తెలిపినట్లు తెలిసింది. ఈ క్రమంలో ఎన్ హెచ్ 161 సంగారెడ్డి నాందేడ్, ఎన్‌హెచ్ 765 నర్సాపూర్ మెదక్, ఎన్ హెచ్ 44 హైదరాబాద్ నాగపూర్, ఎన్ హెచ్ 163 హైదరాబాద్ వరంగల్, ఎన్ హెచ్ 65 హైదరాబాద్ విజయవాడ, జాతీయ రహదారులలో, వాటిపై ఉన్న టోల్ ప్లాజాలగుండా రోజువారి సగటు ట్రాఫిక్ వార్షిక సగటున ప్రయాణిస్తున్న వాహనాల సంఖ్యతో పాటు పటాన్ చెరువు, దుండిగల్, మేడ్చల్, షామీర్ పెట్, ఘట్కేసర్ రహదారుల్లో ప్రయాణిస్తున్న వాహనాల విభాగాలవారీగా ట్రాఫిక్ ను సమగ్ర సర్వే చేసి ఆయా వాహనాల సంఖ్యలను సమగ్ర సర్వే రిపోర్ట్ లను డిపిఆర్ లో పొందుపరిచాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వంతో కోరినట్లు విశ్వసనీయ సమాచారం. అంతేగాక జాతీయ రహదారుల సంస్థ, నేషనల్ హైవే అథారిటీ కి ఇచ్చిన డిపిఆర్ లలో ట్రిబుల్ ఆర్ రోడ్డు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఇంజనీరింగ్, రిక్రూట్మెంట్ కన్స్ట్రక్షన్ విధానాలలో నిర్మిస్తే ఎలా ఉంటుందన్న విషయాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిసింది. అంతేగాక రోడ్ల నిర్మాణం అనంతరం తదుపరి 21 సంవత్సరాలలో టోల్ ద్వారా నేషనల్ హైవే అథారిటీ కి వచ్చే ఆదాయంపై కూడా సమగ్రంగా అధ్యయనం చేసిన తదనంతరం తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఏది ఏమైనా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం, అనంతరం భారతీయ జనతా పార్టీ తెలంగాణ ప్రాంత గ్రానేతులందరూ ఈ ప్రాంత అన్నదాతలకు ఇచ్చిన హామీ మేరకు ప్రస్తుత అలాన్మెంట్లో ఉన్న 28 కిలోమీటర్ల నుండి 40 కిలోమీటర్ల మీద చేసి, దాని కనుగుణంగా డి పి ఆర్ 3డి ని ప్రకటింపజేస్తే ఉత్తరభాగాన బిజెపికి తిరిగి ఉండదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. దక్షిణ భాగం జోలికి పోకుండా కేవలం ఉత్తరభాగం తిరుమల నిర్మాణం చేపడితే కేంద్ర ప్రభుత్వ ఆశయం నెరవేరేకపోవచ్చునని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అంతేగాక 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలతో పాటు బిజెపి నేతలు ఈ ప్రాంత రైతాంగానికి, ప్రజలకు ఇచ్చిన హామీల మేరకే ట్రిబుల్ ఆర్ రహదారుల నిర్మాణం చేపట్టాలని ముక్తకంఠంతో రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు.

## ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది

(మొదటి పేజీ తరువాయి)..

సాగునీరు అందిస్తామన్నారు. ఇచ్చిన ప్రతీ హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. నిధులకొరత ఉన్నా ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ, రైతుభరోసా పెంపు, సన్నధాన్యానికి బోనస్, భూమిలేని పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తున్నామన్నారు. రైతులు ఆయిల్‌ఫాం సాగుపై మొగ్గు చూపాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి ప్రతీ హామీని నెరవేరుస్తుందన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడిపోయిందని, దీనిపై మంత్రి ఉత్తమ్‌కుమార్ ప్రత్యేక శ్రద్ధ వహించి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే మందుల సామేలు కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 15 నెలల్లోనే రూ.1400కోట్లు వెచ్చించి పనులు చేసిందన్నారు. వెలుగుపల్లి, రుద్రమ్మచెరువును, వెంపటి చెరువును రిజర్వాయర్ చేయాలని, ఎస్సారెస్పీ కాల్వలను ఆధునికీకరించాలని విజ్ఞప్తి చేశారు.

తుంగతుర్తి కాంగ్రెసకు కంచుకోట : మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి

తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి కంచుకోట లాంటిదని, నియోజకవర్గాన్ని కాపాడుకుందామని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. తుంగతుర్తితో తన బంధం విడదీయలేనిదన్నారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానన్నారు. సమావేశంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, నల్లగొండ, భువనగిరి ఎంపీలు రఘువీర్‌రెడ్డి, చామల కిరణ్‌కుమార్, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, లక్ష్మీకాంతరావు, శంకర్‌నాయక్, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, తీగల గిరిధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం..

(మొదటి పేజీ తరువాయి)..

తీసుకురాలేకపోయారో సమాధానం చెప్పాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చి రాష్ట్ర ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. అసెంబ్లీలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై సీఎం మాట్లాడితే వినే ఓపిక కూడా ఆ పార్టీ ఎమ్మెల్యేలకు లేదన్నారు. దళిత స్పీకర్ పట్ల అమర్యాదగా మాట్లాడారన్నారు. కృష్ణా జలాల విషయంలో బీఆర్ఎస్ కేంద్రంతో కుమ్మక్కై ఆంధ్రాకు మేలు చేసిందని ఆరోపించారు. వరంగల్‌ను టూరిజం హబ్‌గా తీర్చిదిద్దాలని మంత్రి కొండా సురేఖ.. సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. మన ముఖ్యమంత్రి రేవంతన్న చెప్పిందే చేస్తారని, చేసిందే చెబుతారని మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. ఈ సభలో సీఎం సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, ఎంపీలు డాక్టర్ కడియం కావ్య, పోరిక బలరాంనాయక్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, విప్ రామచంద్రునాయక్, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, నాయిని రాజేందర్‌రెడ్డి, కెఆర్ నాగరాజు, యశస్వినీరెడ్డి, గండ్ర సత్యనారాయణరావు, మురళీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అబద్ధాలకు రేవంత్ బ్రాండ్ అంబాసిడర్

(మొదటి పేజీ తరువాయి)..

కెసిఆర్ రాష్ట్రాన్ని పదేండ్లు నంబర్ వన్‌గా నిలిపి దేశానికి ఆదర్శంగా నిలిపారని వ్యాఖ్యానించారు. రేవంత్‌రెడ్డి అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్, ఫాదర్ ఆఫ్ బాడీ షేమింగ్ అని మండిపడ్డారు. స్టేట్ ఫ్యూచర్ గురించి ఆలోచించేవారు ఇలాంటి పనులు చేయరు అని, ఇలాంటి వెకిలి మాటలు మాట్లాడరు అని పేర్కొన్నారు. కమీషన్ల కోసం బిల్లులు ఇచ్చి, మెయింటెనెన్స్‌కు డబ్బులు ఇవ్వక పంటలు ఎండబెడుతున్నారని, ఇదేనా స్టేట్ ఫ్యూచర్..? అని నిలదీశారు. స్టేట్ ఫ్యూచర్ పట్ల కెసిఆర్, బిఆర్ఎస్ పార్టీకి బాధ్యత ఉందని స్పష్టం చేశారు. తలసరి ఆదాయంలో, విద్యుత్ వినియోగంలో, వరి ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణను నంబర్ వన్ చేశామని, ప్రతి ఇంటికి తాగునీరు అందించి దేశానికి ఆదర్శంగా నిలిచామని తెలిపారు. తమకు స్టేట్ ఫ్యూచర్ పట్ల బాధ్యత ఉంది కాబట్టి పని చేశామని వివరించారు. సిఎం నిర్లక్ష్యం వల్ల పంటలు ఎండిపోతున్నాయి, రైతులు, చేనేత, ఆటో కార్మికులు రోజుకు ఒకరు పిట్టల్లా రాలిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ ముసుగులో ఉన్న బిజెపి మనిషి రేవంత్ రెడ్డి

గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.28 వేల కోట్ల రుణమాఫీ జరిగిందనీ, కాంగ్రెస్ మాత్రం రూ.18 వేల కోట్లు మాత్రమే చేసిందని హరీష్ రావు తెలిపారు. రుణమాఫీ విషయంలో మధిర, కొడంగల్‌కు పోదామా.. సిద్దిపేటకు పోదామా..? అంటూ సవాల్ విసిరారు. సంపూర్ణ రుణమాఫీ జరిగినట్లు నిరూపిస్తే తాను ముక్కు నేలకు రాస్తానని, లేదంటూ కాంగ్రెస్ నేతలు ముక్కు నేలకు రాస్తారా%ొా%? అని అడిగారు. శనివారం సిఎం రేవంత్ ప్రసంగమంతా ప్రధాని మోదీ ప్రసన్నం కోసమేనని హరీష్ రావు దుయ్యబట్టారు. కాంగ్రెస్ ముసుగు వేసుకున్న బిజెపి వ్యక్తి రేవంత్ రెడ్డి అని శనివారం సభలో బయటపడిందని తీవ్రస్థాయిలో ఆరోపించారు. రేవంత్ ప్రసంగం అంతా మోదీని ప్రసన్నం కోసమే అని పేర్కొన్నారు. మోదీ మంచోడు.. కిషన్ రెడ్డి చెడ్డోడని రేవంత్ అంటారని, అటు రాహుల్ గాంధీ మాత్రం మోదీ చెడ్డ వ్యక్తి అని అంటారని చెప్పారు. గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఎన్నికల్లో నిరుద్యోగులు రేవంత్ సర్కార్‌ను బండకేసి కొట్టారని, 15 నెలలకే రాష్ట్రానికి ఈ ప్రభుత్వం భారమైందని ధ్వజమెత్తారు. పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో ఓటమి కాంగ్రెస్ పనితనానికి నిదర్శనమని చెప్పారు. ఏకపక్షంగా తమ పార్టీ ఎంఎల్ఎ జగదీష్‌రెడ్డిని సస్పెండ్ చేశారన్నారు. ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న రేవంత్ భాష వల్ల తెలంగాణ పరువుపోతున్నదని హరీష్‌రావు అన్నారు. తిట్ల పోటీ పెడితే రేవంత్ రెడ్డికే మొదటి బహుమతి వస్తుందని ఎద్దేవా చేశారు.

## జగదీశ్వర్ రెడ్డి పై అసెంబ్లీలో సస్పెన్షన్‌నీ వ్యతిరేకిస్తూ ఆధ్వర్యంలో నిరసన..

### జగదిరిగుట్ట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు..



టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి

శేరిలింగంపల్లి వివేకానంద నగర్ డివిజన్ లో అసెంబ్లీలో ప్రజల తరఫున ప్రశ్నించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మంత్రివర్యులు జగదీశ్వర్ రెడ్డి సస్పెన్షన్ నీ వ్యతిరేకిస్తూ వివేకానంద నగర్ డివిజన్ రిక్షా పుల్లర్స్ కాలనీ వద్ద బిఆర్ఎస్ నాయకులు మాధవరం రంగారావు ఆధ్వర్యంలో అంబేద్కర్ కి పూలమాలవేసి నిరసన తెలియజేశారు.. ఈ సందర్భంగా మాధవరం రంగారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వారు చేసే నిరసనలకు మాత్రం పోలిసులు అనుమతిస్తున్నారని వారి సమక్షంలో దిష్టిబొమ్మలు దగ్ధం చేయించారు అని రంగారావు ఆరోపించారు... శాంతియుతంగా టిఆర్ఎస్ చేపట్టిన నిరసనని పోలీసులు అడ్డు కుంటున్నారని మాధవరం రంగారావు ఆరోపించారు. కాంగ్రెస్ ఇదే ధోరణిలో ముందుకి వెళ్తే తగిన గుణపాఠం చెప్తామని రంగారావు హెచ్చరించారు. అనంతరం రవీంద్ర భారతిలో ఉపాధ్యాయుల నియామక పత్రంలో ఉపాధ్యాయుల ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, మీద అనుచిత వ్యాఖ్యలు స్టేటస్ నుండి స్ట్రెచర్ నుండి మార్చురీ కి వెళ్తారని చేసిన నేపథ్యంలో, మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్వర్ రెడ్డి, దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు దహనం చేసినందుకు, జగదిరిగుట్ట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో,గొట్టిముక్కల పెద్ద భాస్కర్ , మాచర్ల భద్రయ్య,ఆంజనేయులు,బాబు, సత్యనారాయణ, యశ్వంత్, జగదీష్ గౌడ్, బాబు, ప్రవీణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

## మాజీ మంత్రి జగదీష్ రెడ్డి స్పీకర్ పై చేసిన వ్యాఖ్యలకు నిరసనగాదిష్టి బొమ్మ దగ్ధం

### ఉన్నత స్థాయిలో ఉన్నవారు గౌరవ మర్యాదలు ఇచ్చి పుచ్చుకోవాలి : బండి రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి



టిఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పోయి ఏం మాట్లాడుతున్నారో తెలియని పరిస్థితిలో పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ విమర్శించారు. అసెంబ్లీలో స్పీకర్ ను ఉద్దేశించి మాజీ మంత్రి జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఆదివారం బండి రమేష్ ఆధ్వర్యంలో బాలనగర్ శోభన సెంటర్లో జగదీష్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు .ఈ సందర్భంగా రమేష్, మాట్లాడుతూ ఉన్నత స్థాయిలో ఉన్నవారు గౌరవ మర్యాదలు ఇచ్చి పుచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ దళిత స్పీకర్ ను ఉద్దేశించి జగదీశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే టిఆర్ఎస్ నాయకులు ఇలా మతితప్పి మాట్లాడుతున్నారన్నారు.దిష్టి బొమ్మ దగ్ధం సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ కు వ్యతిరేకంగా, కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ రేవంత్ రెడ్డి జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం, ఏ బ్లాక్ ఉపాధ్యక్షులు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ , బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాళ్లు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఏస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తెలంగాణ మరో శ్రీలంకలా మారబోతోంది :మంత్రి బండి సంజయ్

తెలంగాణ మరో శ్రీలంకలా మారబోతోందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు ఫంక్షన్ హాల్‌లో బిజెపి జిల్లా నూతన అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. అంతకుముందు రగుడు చౌరస్తా నుండి పాత బస్టాండ్, అంబేద్కర్ చౌక్, కొత్త బస్టాండ్ మీదుగా ఫంక్షన్ హాల్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాన్ని బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, వేములవాడ నియోజకవర్గ ఇన్‌ఛార్జి చెన్నమనేని వికాస్ రావుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి మాట్లాడుతూ..రాష్ట్రంలో అవినీతి అరాచక పాలన కొనసాగుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే రూ. లక్షన్నర కోట్ల అప్పులు చేసి రాష్ట్ర ప్రజలపై అధిక భారం మోపుతోందని మండిపడ్డారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు రాష్ట్రంపై రూ. 10 లక్షల కోట్ల అప్పు భారాన్ని మోపాయన్నారు. అప్పులు తీర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సెంట్రల్ వర్సిటీకి చెందిన 400 ఎకరాల భూములను అమ్మడానికి చూస్తోందన్నారు. కులగణన పేరుతో రాష్ట్ర ప్రజల ఆస్తిపాస్తుల వివరాలను సేకరించి, అర్బన్ నక్సల్స్ చేతిలో పెట్టి రాష్ట్రంలో తుపాకీ రాజ్యం తేవాలని చూస్తున్నారని ఆరోపించారు. ఢిల్లీలో కాంగ్రెస్, బిఆర్ఎస్ చీకటి ఒప్పందం చేసుకున్నాయని వ్యాఖ్యానించారు. బిజెపి ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు ఆ రెండు పార్టీలు కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో ఆ రెండు పార్టీలు కలిసి పోటీ చేసినా ఆశ్చర్యపోనవసరం లేదన్నారు. ఎన్ని కుట్రలు చేసినా రాష్ట్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని జోస్యం చెప్పారు. బిఆర్ఎస్ చేసిన ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్, ఫార్ములా ఈ రేస్, భూముల కుంభకోణం, కాళేశ్వరంతో సహా అన్ని స్కాముల్లో కెసిఆర్ కుటుంబాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. ఏదఏమైనా కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను వదిలిపెట్టే ప్రసక్తి లేదని, తాము రాష్ట్రంలో అధికారంలోకి రాగానే వాళ్ల లెక్కలు తేలుస్తామన్నారు.

## శ్రీ లలితా రిసార్ట్ కన్వెన్షన్ శామీర్ పేటలో పెళ్లి వేడుకకు హాజరైన ప్రేమ్ కుమార్

### నూతన వధూవరులు కావ్య -నాగ కృష్ణకాంత్ లను ఆశీర్వదించిన ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్..

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



కూకట్‌పల్లి బిజెపి కన్వీనర్ శ్రీకర్‌రావు ఆహ్వానం మేరకు జనసేన పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి వధూవరులు, కావ్య –నాగ కృష్ణకాంత్ లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన నాయకులు పోలెబోయిన శ్రీనివాస్, గడ్డం వీర, పులగం సుబ్బు, తధితరులున్నారు.

## ఒకే దేశం ఒకే ఎన్నిక చారిత్రాత్మక నిర్ణయం

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



భారతదేశ అభివృద్ధి కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీసుకుంటున్న ప్రాముఖ్యతగల సంస్కరణల్లో మరో చారిత్రాత్మకమైన నిర్ణయం “వన్ నేషన్ – వన్ ఎలక్షన్” అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన వన్ నేషన్ వన్ ఎలక్షన్ వర్క్ షాప్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఒకే దేశం ఒకే ఎన్నిక అమలయితే దేశానికి కలిగే ప్రయోజనాలను వివరించారు. ప్రధాన ప్రయోజనాలలో సంపద, వ్యయ నియంత్రణ ప్రతి ఎన్నిక కోసం ఖర్చయ్యే వేల కోట్ల ప్రజా ధనం ఆదా అవుతుందన్నారు. అభివృద్ధి తరచూ జరిగే ఎన్నికల వల్ల పాలనా పనులు అంతరాయమవకుండా ప్రభుత్వం అభివృద్ధిపై పూర్తిగా దృష్టి సాధించగలుగుతుందన్నారు. ఎన్నికల కమిషన్‌పై భారం తగ్గింపు నిరంతర ఎన్నికల నిర్వహణ భారాన్ని తగ్గించడం ద్వారా సమర్థవంతమైన నిర్వహణ సాధ్యమవుతుందన్నారు.వ్యవసాయ, అభివృద్ధి ప్రాజెక్టులకు ఊతం ఎన్నికల కోడ్ (ఎంసీసీ) వల్ల అభివృద్ధి పనులు నిలిచిపోకుండా వేగంగా అమలు చేయగలుగుతామన్నారు. రాజకీయ స్థిరత్వం అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ఒకేసారి జరగడం వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం మెరుగుపడుతుందన్నారు. ఈ వర్క్ షాప్‌లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారీ, జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి నారాయణ, సహా పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

PRINTED, PUBLISHED & OWNED BY MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. APTEL/2007/22828 CELL: 9705506999